జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php





సంపుటి 15 సంచిక 92 విశాఖపట్నం శుక్రవారం 09 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00


## తుఫాన్ పట్ల ఉన్నతాధికారులు జాగ్రత్తగా ఉండాలి: జగన్



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం జగన్ ఉన్నతాధికారులకు సూచించారు. దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ అధికారుల నుంచి ప్రకటన వెలువడటంతో తుపాను పరిస్థితులపై సీఎం జగన్ సంబంధిత శాఖ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. మాండూస్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు అలర్ట్‌గా ఉండాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే పునరావాస కేంద్ర తరలింపుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే రైతుల్లో కూడా ఈ తుపాను పట్ల అవగాహన కల్పించాలని, రైతు సహాయకారిగా ఉండాలని జగన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా నిరోధించాలని కోరారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని, అప్పుడే ప్రాణ, ఆస్తి నష్టం కలగకండా కాపాడుకోవచ్చని వివరించారు.కాగా "మాండూస్ తుపాన్ నైరుతి బంగాళాఖాతం మీదుగా ట్రింకోమలీ (శ్రీలంక) కి తూర్పు ఈశాన్యంగా 300 కి.మీ. జాఫ్నా (శ్రీలంక)కి తూర్పు ఆగేయంగా 420 కి.మీ., కారైకాల్కు తూర్పు ఆగేయంగా 460 కి.మీ. చెన్నైకి ఆగేయంగా 550 కి.మీ వద్ద కేంద్రీకలఅతమై ఉంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా పయనించి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరికి మధ్య 9 డిసెంబర్ అర్ధరాత్రి తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో పుదుచ్చేరి శ్రీహరికోట దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకుని 65 నుండి 75 కిలోమీటర్లు గరిష్టంగా 85 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.ప్రస్తుతం ఉత్తర తమిళనాడుకి దగ్గర్లో ఉన్న ఈ తుపాను శనివారం ఉదయం శ్రీహరికోట , పుదుచ్చేరి మధ్య తీరం దాటే అవకాశం. దీని ప్రభావం వల్ల ఉత్తర తమిళనాడు తోపాటూ.. రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం.

## గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ విజయం..

### 12న సీఎంగా భూపేంద్ర పటేల్ ప్రమాణం




గుజరాత్: భూపేంద్ర పటేల్ గట్లోడియా స్థానం నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించడంతో ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేస్తారని బీజేపీ గుజరాత్ చీఫ్ సీఆర్ పాటిల్ పేర్కొన్నారు. గాంధీనగర్‌లో పదవీ ప్రమాణస్వీకారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతతో విజయం సాధ్యమైందని, మరోసారి అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అయితే, ఫలితాలను షాక్‌కు గురి చేశాయని గుజరాత్ పీసీసీ చీఫ్ జగదీష్ ఠాకూర్ అన్నారు. బీజేపీకి మరోసారి అధికారం ఇవ్వాలన్న ప్రజల తీర్పు తనను ఆశ్చర్యానికి గురి చేసిందని, ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ శక్తివంచన లేకుండా కష్టపడిందని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమయ్యామని పేర్కొన్నారు.

## రాహుల్ జోడో యాత్ర ఎఫెక్ట్‌తో హిమాచల్ విజయం : మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ : ఎంసీడీ ఎన్నికలతో పాటు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి హిమాచల్ ప్రదేశ్‌లో విజయం కొంత ఊరట కలిగిస్తోంది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దూసుకుపోతోంది. 68 స్థానాలు కలిగిన హిమాచల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు మేజిక్ ఫిగర్‌కు 35 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాల్సి ఉండగా, కాంగ్రెస్ 40 స్థానాలను గెలుచుకునే దిశగా ముందుకు సాగుతోంది.బీజేపీ 26 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తుండగా ఇతరులు మూడు స్థానాలను గెలుచుకోనున్నారు. ఇక హిమాచల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ సన్నద్ధమైంది. హిల్ స్టేట్‌లో స్పష్టమైన మెజారిటీ సాధించనుండటంతో కాంగ్రెస్ నేతల్లో జోష్ నెలకొంది.రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రభావంతోనే హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ ప్రభావంతో పాటు ప్రియాంక గాంధీ ప్రచారం, పర్యవేక్షణ, నాయకుల సమిష్టి కృషితో బీజేపీని మట్టికరిపించామని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.



### ఏపీకి సైకో పాలన వద్దు.. సైకిల్ పాలన ముద్దు

గుంటూరు: 'ఏపీకి సైకో పాలన వద్దు.. సైకిల్ పాలన ముద్దు' అని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. పొన్నూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను ఎదుర్కోలేక సంగం డెయిరీపై అక్రమ కేసులు పెట్టారని దుయ్యబట్టారు. "సీఎం జగన్ కి సంగం వద్దు.. అమూల్ ముద్దు. సంగం రైతుల సంస్థ.. అమూల్ గుజరాత్ సంస్థ" అని చంద్రబాబు తెలిపారు. నాలుగేళ్ల తర్వాత జగన్‌రెడ్డికి బీసీలు గుర్తుకొచ్చారా? అని ప్రశ్నించారు. విజయవాడ వైసీపీ సభకు బీసీలను బలవంతంగా తీసుకొచ్చారని, వైసీపీ సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలు కట్ చేస్తామని బెదిరించారని, టీడీపీ సభలకు జనం స్వచ్ఛందంగా తరలివస్తున్నారని తెలిపారు. వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని, జగన్‌రెడ్డి తోకను త్వరలోనే కట్ చేస్తామని చంద్రబాబు హెచ్చరించారు.

## ప్రతి 50 ఇళ్లకు గృహ సారథి..

### సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు.. జగన్ సంచలన నిర్ణయం




అమరావతి: పార్టీ నేతలతో ఏపీ సీఎం జగన్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. నియోజకవర్గాలుగా పార్టీ పరిస్థితి, గడపగడపకు మన ప్రభుత్వం, ఎన్నికలే ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా అడుగులు వేస్తున్న జగన్ పార్టీని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేస్తున్నారు. బాధ్యత తీసుకోవడంలో వెనుకడుగు వేస్తే కష్టమైనన్న జగన్.. ప్రతి 50 ఇళ్లకు గృహ సారథి పేరుతో పార్టీ తరపున ఇద్దరు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని నేతలకు ఆదేశించారు. ప్రతి టీమ్‌లో ఒక మహిళా కార్యకర్త ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు ఉండాలని, 5 లక్షల 20 వేల మంది గ్రామ సారథుల్ని నియమించాలని సూచించారు. 10 రోజుల్లో బూత్ కమిటీలు నియమించాలని ఆదేశించారు జగన్.అలాగే ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో ముగ్గురు పార్టీ కన్వీనర్లను నియమించాలని, అందులో కూడా తప్పనిసరిగా ఓ మహిళ ఉండాలని మొత్తంగా 45 వేల మందిని నియమించాలని జగన్ స్పష్టం చేశారు. డిసెంబర్ 20 నాటికి గ్రామ, వార్డు సచివాలయాల్లో పార్టీ కన్వీనర్ల నియామకం పూర్తి కావాలన్నారు. ఆపై 10-15 రోజుల పాటు ఇంటింటికీ పార్టీ సచివాలయ కన్వీనర్లు వెళ్లాలని ఆదేశించారు.అర్హత ఉండీ ప్రభుత్వ పథకాలు అందని ఒక్క వ్యక్తి కూడా రాష్ట్రంలో ఉండకూడదన్న జగన్%ా% గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు 92 శాతం ఇళ్లకు చేరగా, పట్టణ ప్రాంతాల్లో 84శాతం ఇళ్లకు చేరాయని, నగరాల్లో కూడా సుమారు 78 శాతం ఇళ్లకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని జగన్ అన్నారు. ప్రతి చోట బటన్ ప్రభావం చాలా ఎక్కువగా ఉందని అభిప్రాయపడ్డారు.

## హిమాచల్‌లో హామీలు అమలు చేస్తాం, గుజరాత్ తీర్పును శిరసావహిస్తాం




న్యూఢిల్లీ: హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు. గుజరాత్‌లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని ఓ ట్వీట్‌లో అన్నారు. రెండు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడుతూ, హిమచల్‌లో కీలకమైన విజయాన్ని అందించిన ప్రజలకు తాను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. అంకిత భావంతో కార్యకర్తలు, నాయకులు కృషి చేశారని, ప్రజలకు పార్టీ చేసిన వాగ్దానాలను సాధ్యమైనంత త్వరలో నెరవేరుస్తామని చెప్పారు.గుజరాత్ ప్రజలు ఇచ్చిన తీర్పును తాము శిరసావహిస్తామని రాహుల్ చెప్పారు. పార్టీని పునర్వవస్థీకరించేందుకు కష్టపడతామని అన్నారు. దేశ ప్రజల ఆదర్శాలు, రాష్ట్ర ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని మరో ట్వీట్‌లో రాహుల్ తెలిపారు.గుజరాత్ ఎన్నికల్లో కేవలం 17 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ, హిమాచల్ ప్రదేశ్‌లో 40 స్థానాలతో మెజారిటీ మార్క్‌ను దాటి ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం చేసుకుంది. బీజేపీ నుంచి ఎమ్మెల్యేల బేరసారాలకు అవకాశాలున్నాయని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలిచిన తమ ఎమ్మెల్యేలతో ఛండీగఢ్‌లో సమావేశం కానుంది. ఈ సమావేశంలోనే సీఎల్‌పీ నేతను ఎన్నుకుని, సీఎం పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.






### రాజ్యాంగం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన.. మంత్రి బొత్స

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన రాజ్యాంగం ప్రకారం జరిగిందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాలు కలిసే పరిస్థితి వస్తే స్వాగతిస్తామని మంత్రి బొత్స స్పష్టం చేశారు. విభజన చట్టంలోని అంశాలు అమలు కాలేదని తెలిపారు. దాని వలన ఏపీకి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా విభజన చట్టం లోని హామీలపై వైసీపీ ప్రభుత్వం పోరాటం చేస్తూనే ఉందని వెల్లడించారు.

# కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ డివిజన్లో అభివృద్ధి పనుల్లో పాల్గొన్న అవినాష్.., మేయర్. కమిషనర్

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ . గురువారం 18వ డివిజన్ రాణిగారితోట సిమెంట్ గొడన్ నందు స్థానిక కార్పొరేటర్,ఫ్లోర్ లీడర్ వెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో 2కోట్ల 9లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టిన హై మాస్ట్ సైడ్ లైటింగ్, వైయస్సార్ పార్క్, భూగర్భ డ్రైనేజ్, మంచినీటి పైప్ లైన్ మరియు సిమెంట్ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ల చేతుల మీదుగా జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి అవినాష్ ముఖ్య అతిథిగా హాజరై ఫౌండేషన్ స్టోన్ ప్రారంభించారు.లి ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో కాలనీలు, డివిజన్ లు అనే తేడా



లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈరోజు ప్రారంభించిన వైయస్సార్ పార్క్ లో మేయర్, కమిషనర్ ల సహకారంతో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి కాలనీ ప్రాంతంలో ఉన్న పార్కులకు ధీటుగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. గత ఐదు సంవత్సరాలు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచిన ప్రాంతంలో మాత్రమే అభివృద్ధి చేసారని, వైసీపీ పార్టీ బలంగా ఉన్న ఈ కృష్ణలంక, గుణదల ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. కానీ నేడు ముఖ్యమంత్రి జగన్ గారు గెలుపోటములతో సంబంధం లేకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి చేయాలని సంకల్పంతో పని చేస్తున్నారు అని తెలిపారు. దానికి అనుగుణంగానే మన నియోజకవర్గంలో కోట్ల రూపాయలు వెచ్చించి కొండ ప్రాంతంలో, కృష్ణలంక ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే వైసీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారో ఆ నమ్మకం నిలబెట్టుకునే విధంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం గా జాతీయ స్థాయిలో మన విజయవాడ మున్సిపాలిటీ కి స్వచ్ఛత,పరిశుభ్రత లో అనేక అవార్డులు వచ్చాయని చెప్పారు. అదేవిధంగా ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక అయిన రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు దాని చుట్టుపక్కల బ్యూటిఫికేషన్ పనులు కూడా చేపట్టి అధినికరించడం జరిగిందని, ఆ వాల్ నిర్మాణం వల్ల ఇటీవల కృష్ణానది కి 5లక్షల క్యూసిక్కుల నీరు వచ్చిన సరే ప్రజానీకం గుండెల మీద చెయ్యేసుకొని నిద్రపోయారని అన్నారు.ఇక్కడి ప్రజలు ఈ పార్కులో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతున్నారని వీలైనంత త్వరగా విగ్రహ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టీడీపీ లాగా శంకుస్థాపన లు చేసి వదిలేయకుండా వీలైనంత త్వరగా పనులు మొదలుపెట్టి ఎలాంటి నాణ్యత లోపం లేకుండా పూర్తి చేస్తామని అవినాష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజారెడ్డి, కార్పొరేటర్లు వెంకట సత్యనారాయణ, తంగిరాల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్,డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ,అవుతూ శైలజారెడ్డి,17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజా బహుద్దూర్ ఎస్.వి సుధాకరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని అభినందనలు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ద్వారకా తిరుమల దేవస్థానం చైర్మన్, మైలవరం జమిందార్ రాజా బహుద్దూర్ సూరానేని వెంకట సుధాకరరావుకి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బొమ్మసాని సుబ్బారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కాజా రాజకుమార్. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజా బహుద్దూర్ ఎస్.వి సుధాకరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని మైలవరంలోని ఆయన దివాణంలో ఆయనను ఆత్మీయంగా కలసి సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు..స్థానిక నాయకులు రాయన లీలప్రసాద్ , జొనిబోయిన గోపాలస్వామి, పులిపాటి శ్రీనివాసరావు, మైకు బాబురావు పాల్గొన్నారు.


## కేశినేని చిన్ని ట్రస్ట్ వారి ఉచిత మెడికల్ క్యాంప్. మరికొన్ని సేవలు.. కేశినేని శివనాద్ చిన్ని

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: యన్.టి.ఆర్. శతజయంతి ఉత్సవాల సందర్భముగా మక్కపేట, వత్సవాయి మండలం, జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉచిత



మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని). ఈ మెడికల్ క్యాంపు నందు :క్యాన్సర్ స్క్రీనింగ్, ఉచిత నేత్ర పరీక్షలు, కళ్ళ జోడులు.దంత పరీక్షలు, జనరల్ మెడిసిన్ (షుగరు, బిపి, జ్వరములు, జలుబు), గుండె పరీక్షలు మరియు ప్రసూతి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.అక్కడికి వచ్చిన వారికి మొబైల్ అన్న కాంటీన్ల ద్వారా అన్నదానం చేయటం జరిగింది.

## ఘనంగా ఎల్వి మోహన్ రెడ్డి కుమార్తె వివాహం హాజరైన ప్రముఖులు ఎమ్మెల్యేలు కొరుముట్ల మేడ మల్లికార్జున్ రెడ్డి



అన్నమయ్య జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: : చిట్వేలి మండల కేంద్రంలోని వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి రాజంపేట పట్టణం తోట కన్వెన్షన్ కళ్యాణ మండపం నందు ఎల్వి మోహన్ రెడ్డి కుమార్తె వివాహం ఘనంగా నిర్వహించారు ఎల్వి మోహన్ రెడ్డి సోదరులు ఎల్వి సురేందర్ రెడ్డి ఎల్వి వేణుగోపాల్ రెడ్డి పాటూరు శ్రీనివాసులు రెడ్డి ఈ వివాహానికి వచ్చిన ప్రజలను ప్రముఖులను ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు ఈ వివాహానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు మరియు రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రముఖులు హాజరై నూతన జంటను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్లం గంగిరెడ్డి ముద్ద బాబుల్ రెడ్డి పాటూరు శ్రీనివాసులు రెడ్డి ధ్వజ రెడ్డి చిట్వేలి ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి చిట్వేల్ ఎంపీపీ టంగుటూరు చంద్ర వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం రెడ్డి యువ నాయకులు చిన్న రాయల్ ఓబిలి పెంచలయ్య డాక్టర్ బషీర్ బండి హరిబాబు నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వైద్య ఉద్యోగుల మహాసభకు ఆహ్వానిస్తూ... ప్రముఖులను కలిసిన ఉద్యోగ సంఘ నేతలు!

ఏలూరు:ప్రజాపాలన ప్రతినిధి: ఆదివారం విజయవాడలో జరుగనున్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సర్వ జన మహాసభకు రావలసిందిగా పలువురు ప్రముఖులను సాదరంగా ఆహ్వానించే పనిలో ఉద్యోగ సంఘ నేతలు నిమగ్నమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నల్లా అప్పారావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం



ముందుగా ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి, పరిపాలన అధికారి డాక్టర్ పి.బాల ప్రకాశ రావు(బాలు) కి ఆహ్వానం అందజేసి విజయవాడ సభకు ఆహ్వానించారు. అదే విధంగా ప్రభుత్వాసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఏ.వి.ఆర్.మోహన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లాం విద్యాసాగర్, కార్యదర్శి ఎన్.ఎస్.వి.రామకృష్ణ తదితర ప్రముఖులకు ఆహ్వానాలు అందజేశారు. మహాసభకు విచ్చేస్తున్న ఉద్యోగ సంఘాల పెద్దల సమక్షంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆస్కార్ రావు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉద్యోగుల సమక్షంలో ప్రధాన చర్చ చేస్తారని ఈ సందర్భంగా నల్లా అప్పారావు వివరించారు. పలువురు ప్రముఖులను కలిసిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోవిందరావు, ఉపాధ్యక్షులు పొన్నాడ ప్రభాకర రావు, ఎం.పార్వతీశం, ఎం. కృష్ణారావు, ప్రచార కార్యదర్శి జి.వి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయం,



రామగుండం ప్రజాపాలన ప్రతినిధి: వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డిసెంబర్ 19న జరగనున్న నిరుపేద ముస్లిం అమ్మాయి పెళ్లికి,న్యూ ఇండియా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు గోదావరి ఖని మిట్టల్ నగర్ ప్రాంతానికి చెందిన బబిత సోని తన వంతు సహాయంగా 25 బియ్యం అందించారు. అమ్మాయి పెళ్లి కానుకగా రామగుండం రైల్వే స్టేషన్ఆదర్శ కాలనీకి చెందిన కొమ్మ రాజుల స్వరూప వంతు సహాయం గా చీర తోపాటు 516రూ, అందించారు వారికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పక్షాన సంస్థ చైర్మన్ డా, సురభి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. పెళ్లికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపు తున్నామని డా, సురభి శ్రీధర్ అన్నారు. ఎవరైనా దాతలు ఉంటే ఈ అమ్మాయి పెళ్ళికి సహాయం అందించాలని సహాయం అందించేవారు 8977748838 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని దాతలను డా, సురభి శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో సురభి శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు విద్యార్థులు మిస్సింగ్..



తిరుపతి సిటీ : తిరుపతి మంగళం బిటిఆర్ కాలనీకి చెందిన నలుగురు బాలలు మంగళం జడ్పీ హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నారు.. విద్యార్థులు స్కూలుకు వెళ్లకుండా ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదు. దీంతో వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అదృశ్యమైన పిల్లలు వివరాలు ఇలా ఉన్నాయి.. నలుగురు విద్యార్థులు గతమ్మోహెూత్ పాఠశాలలో బయలుదేరి వారు స్కూలుకు వెళ్లకుండా కపిల తీర్థం వెళ్లారు. అక్కడి నుంచి వారు లీలామహల్ సర్కిల్ కు వచ్చారు. ఆ తర్వాత నలుగురు విద్యార్థులు ఆచూకీ కనబడలేదు. వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అలిపిరి ఎస్సై ఇమ్రాన్ గురువారం తెలిపారు. ఈ విద్యార్థులు అదృశ్యం కేసు నమోదు చేసి ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు సీసీ కెమెరాలు పరిశీలించి జరుగుతున్నదని వివరించారు. ఎక్కడైనా ఎవరికైనా విద్యార్థులు సమాచారం తెలిస్తే అలిపిరి పోలీస్ స్టేషన్కు సమాచారం తెలియజేయాలని కోరారు.




పార్స్ ఏపీ ఇన్చార్జ్ సిడబ్ల్యుసి మెంబర్ గూడూరి సీతామాలక్ష్మి సమక్షంలో ఏ.సునీత వెస్ట్ అసెంబ్లీ మహిళా విభాగం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పి.ఉమాదేవి మరియు పలువురు బహుజన నేతలు అభినందనలు తెలియజేశారు



విశాలాంధ్రవారి బుక్ ఎగ్జిబిషన్లో విశాలాంధ్ర బుక్హౌస్ అధినేతతో గూడూరు సీతామహాలక్ష్మి

## తిరుమలలో అవినీతి రాజ్యమేలతావుంది.. ప్రధాన అర్చకులు రవణ దీక్షితులు సంచలనం



తిరుమలప్రజాపాలన ప్రతినిధి: శ్రీవారి ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు మరోసారి వివాదాస్పద ట్వీట్పై దుమారం రేగుతోంది. అయితే గతంలో.. బ్రాహ్మణ వ్యతిరేక శక్తులు న్నాయని.. వారు ఆలయ విధానాలతోపాటు అర్చక వ్యవస్థను నాశనం చేసేలోగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా.. ఈ మేరకు సీఎం జగన్ని ట్వీట్లో ట్యాగ్ చేశారు రమణ దీక్షితులు. అంతకుముందు వంశపారంపర్య అర్చకత్వానికి సంబంధించి ఏకసభ్య కమిటీ ఇచ్చిన నివేదికపై ప్రకటన చేస్తారని అర్చకులు భావించారన్నారన్నారు రమణ దీక్షితులు. ఈ విషయమై ముఖ్యమంత్రి ప్రకటన చేయకపోవడం అర్చకులను తీవ్ర నిరాశపరిచింది అన్నారు రమణ దీక్షితులు.అయితే అనుహ్యంగా రమణ దీక్షితులు కొంతసేపటి తర్వాత ఆ ట్వీట్ను డిలీట్ చేశారు. ఆయన ట్విట్టర్ అకౌంట్లో ట్వీట్ కనిపించకపోయినా.. అప్పటికే కొందరు స్క్రీన్ షాట్ తీసుకోవడంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే.. ఇదిలా ఉంటే.. తాజాగా రమణదీక్షితులు మరోసారి ఘాటు విమర్శలు చేశారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ%ా% "శ్రీవారి ఆలయంలో వివిధ కులాలకు చెందిన 54 కుటుంబాలు వంశపార్యపరంగా సేవలు చేస్తున్నాయి. 30/87 యాక్ట్ తో వీరిని తొలగించారు. ప్రస్తుతం తిరుమలలో అవినీతి రాజ్యమేలతావుంది" అంటూ రమణదీక్షితులు ట్వీట్ చేశారు.

## "డయల్ యువర్ పోలీస్ కమీషనర్"

ఎన్.టి.ఆర్. జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ప్రతి శుక్రవారం జరుగుతున్న "డయల్ యువర్ పోలీస్ కమీషనర్" కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడును.ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ




కాంతి రాణా టాటా ఐ.పి.యస్. గారితో నేరుగా ప్రజలు మాట్లాడేందుకు ప్రతి శుక్రవారం "డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమం" రేపు అనగా ది.09-12-2022 ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడును.ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0866-2490613 నెంబర్ కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలును నేరుగా పోలీస్ కమీషనర్ గారికి తెలియజేసుకోవచ్చు.

## అందరూ సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాలి: శ్రీకాకుళం ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.లక్ష్మణ రావు



శ్రీకాకుళం ప్రజాపాలన ప్రతినిధి: :ట్రాఫిక్ రూల్స్ పాటించి, సురక్షితంగా మీ గమ్యస్థానానికి చేరాలంటూ కాకినాడ ఆదిత్య మహిళా కళాశాలలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ట్రాఫిక్ ఎస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ జీవితం మీ చేతిలో ఉందని, రూల్స్ పాటించకపోతే ప్రమాదాలు జరుగుతాయని, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాన్ని నడపటం అతి ప్రమాదమన్నారు. మరీ ముఖ్యంగా సిగ్నల్లో గ్రీన్ లైట్ వచ్చినప్పుడే ముందుకు వెళ్లాలని, సిగ్నల్స్ వద్ద వాహనాలను నిలిపే లైన్ను క్రాస్ చేయవద్దంటూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చెప్తూ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రధానోపాధ్యాయులు కె. శివ శంకర్ లు మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని విద్యార్థినిలకు సూచించారు.

## రైతులు ప్రశ్నిస్తే అరెస్టులు.... ఇదేమి ఖర్మ :డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రశ్నిస్తే అరెస్టులు ఇదేమి కర్మరా అంటూ ఆంధ్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జగన్ ప్రభుత్వాన్ని పార దూలటానికి సమయం వచ్చిందని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అరవింద బాబు అన్నారు.డా.చదలవాడకు ఘనంగా స్వాగతం పలికిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు రొంపిచర్ల మండలం తుంగపాడు, అన్నవరం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న డా.చదలవాడ.అనంతరం గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో ప్రజల సమస్యలపై అరవింద బాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని,రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నార ని అన్నారు. రాష్ట్రంలో రైతులు ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని నిత్యవసర సరుకులు విపరీతంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా దోపిడి జరుగుతుందని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాకి మొట్టమొదటి అతిపెద్ద హాస్పిటల్, మంచి పేరు తీసుకురావాలి: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి. ): పల్నాడు జిల్లాకి మొట్టమొదటి అతిపెద్ద హాస్పిటల్ డాక్టర్ వైఎస్ఆర్ పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఈ వైద్యశాలలో ప్రతి డాక్టరు సిబ్బంది పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లింగంగుంట్ల లోని డా. వైఎస్సార్ పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం మధ్యాహ్నం జరిగింది. అభివృద్ధి కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సూపరింటెడెంట్ రంగారావు , డాక్టర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ హాస్పిటల్ లో ప్రతి డాక్టర్ సబ్బంది పనిచేయాలని పనిచేస్తే మంచి పేరు వస్తుందని అన్నారు గత ప్రభుత్వం వస్తలేకుండా బిల్డింగ్ కట్టి వెళ్లారని గత మూడున్నర సంవత్సరాలుగా ఒక్కొక్క పనిని పూర్తి చేసుకొని పూర్తిస్థాయిలో హాస్పటల్ పనిచేసే విధంగా తీసుకొచ్చామని అన్నారు కోవిడ్ సమయములో దాదాపు 200 మంది కోవిడ్ వచ్చిన వారికి వైద్య సదుపాయాలు అందించామని తెలిపారు హాస్పిటల్ లోనే రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు మొదటగా పేషెంట్ టో మంచిగా మాట్లాడితేనే సగం రోగం పోతుందని అన్నారు డాక్టర్ గాని సిబ్బంది గాని మంచిగా మాట్లాడి వైద్య సహాయం అందించాలని కోరారు అనంతరం సూపర్నెంట్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డ వెంటనే స్పందించి సహాయం అందిస్తున్నారని అన్నారు హాస్పటల్ కు ఏది కావాలన్నా అది తెప్పిస్తున్నారని జిల్లా వైద్యశాల మంచి పేరు తెచ్చుకొని అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు కావాల్సిన పరికరాలు, సదుపాయాలపై ఆరా తీశారు. కన్నుల సంఖ్య పెంపు, అత్యవసర సేవల పరంగా అందుబాటులో ఉన్న వనరులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జంగాల వాసులకు రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని మండలం తిరుమలగిరి గ్రామం జం గాల కాలనీ నందు స్థల దాతల సహకారంతో 30మం ది జంగాల వాసులకు రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజుల ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉద యభాను లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామం జంగల కాలనీ నందు విజయవాడకు చెందిన నల్లపాటి శ్రీ ని వాసరావు, తుమ్మల శ్రీనివాసరావు,రామలింగమూర్తి సౌజన్యంతో ఈరోజు జంగాల వాసులకు రిజిస్ట్రేషన్తో కూడిన దస్తవేజులను అందించడం జరిగిందని,గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వారు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నా దృ ష్టికి తీసుకురావడం జరిగిందని తప్పకుండా ప్రభు త్వం ద్వారా వారికి ఇల్లు మంజూరు అయ్యేలా చేపి స్తానని తెలియజేశారు,స్థల దాతలు మంచి సహృద యంతో వారికి అండగా ఉండి స్థలాన్ని ఉచితంగా అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్,తి రుమలగిరి నాయకులు జాగు జనార్ధన్, పోతురాజు వసంతరావు, చిల్లకల్లు గ్రామ నాయకులు జానకిరా మయ్య, శ్రీనివాస్ గౌడ్,పుల్లారావు,చల్లా వైకుంఠ రా వు,తదితర జంగాల కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి..

భీమవరం, డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ వీరవాసరం మండల అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాస్ అధ్యక్షతన నేలపోగుల గ్రామంలో గురువారం ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లాపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డులలో ప్రజలయొక్క కష్టాలు, సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ యంత్రాంగానికి తెలియజేయడమే ముఖ్యఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి జిల్లాలలో ప్రారంభించిన ఇదేంకర్మ మనరాష్ట్రనికి కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటు వారి సమస్యలను తెలుపడానికి ముందుకు వస్తున్నారని తెలియజేశారు. వీరవాసరం మండల ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని మాట్లాడుతూ నేలపోగుల గ్రామం నుండి ఇదేంకర్మ మన రాష్ట్రనికి కార్యక్రమాన్ని ప్రారంభించామని మిగిలిన 22 గ్రామాల ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటూ జగన్ అసమర్ధపాలనను ఎండగడతామనన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో గద్దెదింపాలని పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా అధికారప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్ అరాచక పాలనలో రైతుల ధాన్యం కొనుగోలు లేక రొయ్యలు చేపలు కొనుగోలు లేక ఆక్వా రైతులు అనేక కష్టాలు పడుతున్నారని వారి కష్టాలు తొలగాలంటే చంద్రబాబు ప్రభుత్వం రావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి రాయపల్లి వెంకట్ యువత నియోజకవర్గ అధ్యక్షుడు కముజు హరిబాబు, నాయకులు యరకరాజ గోపాలకృష్ణరాజు, కడలివాసు, ఆకుల బాలరాజు తమ్మినిడి నాగేశ్వరరావు, కడలి నెహ్రూ, బొక్కా నాగేశ్వరరావు, బొక్కా బాలకృష్ణ, కడలి రాంబాబు, వీరవల్లి గణేష్, బొల్లంపల్లి ప్రసాద్, బాల రామచంద్రుడు, శీలబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## 8,9,10వ వార్డులలో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన గ్రావిటీ మెయిన్ లైన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో చిత్రాలయా థియేటర్ వద్ద నుంచి నవయుగ కన్వెన్షన్ వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో ఏర్పాటు చేసిన 250 యం యం డయా డి ఐ పైపు లైన్లతో 39.90 లక్షల రూపాయలతో ఎర్పాటు చేసిన గ్రావిటీ మెయిన్ లైన్ల ను శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర , డీఈ శ్రీనివాస్ , ఎంఈ , వార్డ్ ఇంఛార్జిలతో కలిసి ఆవిష్కరించారు. గతంలో ఏ ఒక్క పాలకులు కూడా ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదన్నారు. పేరుకు మున్సిపాలిటీలో ఉంటున్న రెవెన్యూ పరంగా పంచాయతీలు కలవడం ద్వారా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి శివారు ప్రాంతాలకు కూడా మంచి నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. అర్ధరాత్రి వేళ నీటి కోసం తిప్పలు పడకుండా ఇవాళ ప్రతిరోజు ఉదయాన్నే కార్యక్రమం చేస్తున్నామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో బూస్టర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. మంచినీటి సమస్యలేని నరసరావుపేట లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే రాష్ట్రం అభివృద్ధి

నరసాపురం, డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం నరసాపురం మండలం తూర్పుతాళ్ళు గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెదేపా సీనియర్ నేత, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలనను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అవినీతి, అక్రమాలు, మహిళలపై అత్యాచారాలు, భూకబ్జాలలో మాత్రం రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని వారు ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి తెదేపాను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జ్ సంకరపు వెంకటేశ్వర్లు, కడలి నాగేశ్వరరావు, గుత్తుల రాధాకృష్ణ, పుచ్చకాయల తిరుపతమ్మ , కరింశెట్టి చిన్నముత్యాలు, వడ్డి నరసింహామూర్తి, గుత్తుల దుర్గాప్రసాద్, నడిపూడి కృష్ణ, కవురు వెంకటశెట్టి, మామిడిశెట్టి ప్రసాద్, చామకూరి రాంబాబు, చామకూరి శ్రీను, కోడి సత్యనారాయణ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .డిసెంబర్ 8. (ప్రజాపాలన ప్రతినిధి) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .గురువారం నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని 27 మంది లబ్ధిదారులకు వచ్చిన 22 లక్షల 48వేల రూపాయల సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కులను నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 3,254 జబ్బులను ఇవాళ ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకువచ్చి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ది అన్నారు. ఈ రోజు కన్సర్ వంటి ప్రాణాంతకమైన జబ్బులకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది అన్నారు. బోన్మ్యారో ట్రాన్స్ప్లాంటేషన్ కు 15 లక్షలు, చిన్న పిల్లల్లో వచ్చే కాక్ క్లియర్ ఇన్ప్లాంటేషన్ కోసం 12 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం ఇది అన్నారు. వైఎస్సార్ పేదల కోసం 1 అడుగు ముందుకు వేస్తే.. జగన్ గారు 2 అడుగులు ముందుకు వేస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగుల జిల్లా పరిషత్ స్కూల్ లో ఉపాధ్యాయుల కొరతపై స్పందించిన చింతలపూడి



పిడుగురాళ్ల...డిసెంబర్08 ...ప్రజాపాలన... ప్రతినిధి :మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బ తింటుందని చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చింతలపూడి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు.దీని పై విద్యాశాఖ అధికారులు తక్షణవే స్పందించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. అలా జరగడానికి ఆలస్యం అయ్యే పక్షంలో వెంటనే విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థుల బోధన లు ఆగకుండా చేయాలని కోరారు. అలా నియమించిన విద్యా వాలంటీర్ల కు తమ చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ నుంచి జీతాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఇది పిల్లల భవిష్యత్తు కు సంబంధించినదని అవసరమైతే పల్నాడు హాస్పిటల్స్ నుండి రోజుకు ఒక డాక్టర్ స్కూల్ కు వచ్చి విద్యార్థులకు చదువు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని పల్నాడు హాస్పిటల్స్ డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి తెలిపారు.

## జిల్లాలో అన్ని జలజీవన పనులకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేశాం



అమలాపురం డిసెంబర్ 08 ప్రజాపాలన ప్రతినిధి.:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జలజీవన్ పనులకు కావలసిన అన్ని ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.గురువారం సచివాలయం నుండి పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కోన శశిధర్ జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అమలాపురంలోని కలెక్టరేట్ కార్యాలయం నుండి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కులాయి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అదే విధంగా వివిధ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ లైట్లు సంబంధించిన వివరాలను అందించడం జరిగిందని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కోన శశిధరకు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వి. కృష్ణకుమారి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ వి వి సత్యనారాయణ, గ్రామీణ నీటి సరఫరా సూపర్నెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 09, డిసెంబరు 2022


## షర్మిలపై ఎందుకింత కక్ష!?

వైఎస్ షర్మిల పట్ల టీఆర్ఎస్ నేతలే కాదు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అప్రజాస్వామికంగా కనిపిస్తోంది. ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీ సారథి పట్ల, అదీ ఒక మహిళ పట్ల ఇంత కఠినంగా వ్యవహరించడాన్ని ఎవరూ హర్షించరు. షర్మిల.... 'ఎవరు వదిలిన బాణం..?' అనే విషయాన్ని పక్కన పెడితే, ఆమె చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఒక రాజకీయ కార్యక్రమం. అటు దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ, ఇటు రాష్ట్రంలో బండి సంజయ్ తమ తమ పార్టీ విధానాలు, ఎజెండాలకు అనుగుణంగా యాత్రలు చేస్తున్నట్టే, షర్మిల కూడా తన పార్టీ ఎజెండా ప్రకారం యాత్ర సాగిస్తున్నారు. అధికారంలోకి రాకముందు కేసీఆర్ కూడా ఇలాంటి యాత్రలు ఎన్నో చేపట్టారు. యాత్రలు మనకు కొత్తకాదు. కానీ తమవి కాని యాత్రల పట్ల పాలకులు వ్యవహరిస్తున్న తీరుతోనే అసలు చిక్కంతా. యాత్రలో పాల్గొన్నప్పుడు అది జరిగే ప్రాంతంలోని కాలమాన పరిస్థితులను బట్టే ఎవరైనా మాట్లాడతారు. పదునైన విమర్శలు చేస్తారు. రేవంత్‌లాంటి అగ్రెసివ్ నేతలైతే 'పాల మల్లిగాడు' లాంటి పదాలతో వ్యక్తిగత విమర్శలకు దిగుతారు. బండి సంజయ్ లాంటి కరడుగట్టిన వాళ్లు 'నీ అయ్యను అడుగు..' అని ప్రతిదాడి చేస్తారు. ఇక అధినేతలైతే 'సన్నాసులు' అనీ, 'బట్టేబాజ్ గాళ్లు' అనీ అలవోకగా అలవాటుగా అనేస్తారు. బూతులు, అసభ్య పదజాలాలు లేకుండా ఇవ్వాళ రాజకీయాలు కనిపించవు. అలా మాట్లాడితేనే తమ మాటలు శక్తిమంతంగా కనిపిస్తాయని, మీడియాలో ప్రముఖంగా ప్రచురితమవుతాయని, సోషల్ మీడియాలో లక్షల కొద్దీ వ్యూయర్‌షిప్ సంపాదిస్తాయని నేతలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పచ్చిబూతుల కొడాలి నానిని తలదన్నేలా మాట్లాడుతూ అడ్డదారిలో ఎదగడానికి ఇవ్వాళ తెలంగాణలో నేతలు పోటీపడుతున్నారు. ఇదొక విపరిణామం. బూతులతో బాతాఖానీలు చేసే నేతల కంటే షర్మిల వందరెట్లు ఉత్తమం. ఆమె తన యాత్రలో చేస్తున్న విమర్శలు ఆషామాషీవి కావు. తెలంగాణ ఎలా అప్పుల కుప్పగా మారిందో... ఎలా తాగుబోతుల తెలంగాణగా మారిందో.. లెక్కలతో సహా వివరిస్తున్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాల్లో దక్షిణ భారతదేశంలో తెలంగాణ నెంబర్‌వన్‌గా ఎదిగిందని నివేదికలను, గణాంకాలను ఉదహరిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పడకేసిన తీరును, ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపుల పెండింగ్‌ను, రైతుబంధు, దళితబంధు పథకాల్లోని లొసుగులను తూర్పారపడుతున్నారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న రూ. 40వేల సబ్సిడీని ఎగ్గొట్టి ముష్టి వేసినట్టు రూ. 5వేలు ఇస్తున్నారంటూ దుయ్యబడుతున్నారు. ఇవన్నీ గాలివాటంగానో, నిరాధారంగానో చేసే ఆరోపణలు కావు. అన్ని వర్గాలు 'నిజమే కదా..' అని అనుకునే అంశాలు. నిజమేనని చర్చించుకుంటున్న అంశాలు. షర్మిల యాత్రలో ప్లాన్, డిసిప్లిన్ కనిపిస్తాయి. స్థానిక సమస్యలపై ముందే ఆమె హోం వర్కు చేసుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు సంబంధించిన సమాచారం తెప్పించుకుంటున్నారు. పాలన పరంగా, వ్యక్తిగతంగా వారిని స్కాన్ చేస్తున్నారు. వాటి ఆధారంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి ఆరోపణలను ప్రస్తావిస్తున్నారు. వ్యంగ్యబాణాలు సంధిస్తున్నారు. ఇలా ఆమె సునాయాసంగా స్థానిక ప్రజలకు సన్నిహితం అవుతున్నారు. 'మాట–ముచ్చట'లో వారితోనే సమస్యలు చెప్పిస్తున్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలో యాత్ర చేస్తున్న సమయంలో.. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సొంత గ్రామం అక్కంపేటలో నెలకొన్న సమస్యలను, మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సొంత ఊరుకు కనీసం రోడ్డు లేదన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డిని అధర్మారెడ్డి అంటూ.. ఆయనపైన ఎన్ని అవినీతి ఆరోపణలున్నాయో లెక్కలు వినిపించారు. భూపాలపల్లిలో కాంగ్రెస్ తరపున గెలిచి టీఆర్ఎస్‌లోకి జంప్ అయిన గండ్ర వెంకటరమణారెడ్డిని రాజకీయ వ్యభిచారి అని దుమ్మెత్తిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. 70వేల కోట్ల అవినీతి జరిగిందంటూ కేసీఆర్‌ను కల్వకుంట్ల కమీషన్ల రావు అని ఎద్దేవా చేశారు. వైఎస్ కట్టిన దేవాదుల ప్రాజెక్టు చెక్కు చెదరకుండా ఉంటే, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే నీటమునిగిందని బేరీజు వేశారు. ఇక నర్సంపేటలో ఎమెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భార్య కూడా ఎమ్మెల్యేగా చలామణి అవుతోందని, "ఆయన పేరుకే 'పెద్ది'.. కానీ, మనిషిది మాత్రం చిన్నబుద్ధి..." అని వెక్కిరించారు. ఒక ప్రత్యేకమైన వాయిస్ మాడ్యులేషన్‌తో షర్మిల చేసే ప్రసంగాలను జనం ఆస్వాదించినట్టే కనిపిస్తుంది. తెలంగాణలో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో ఉన్న వైఎస్ అభిమానులు షర్మిల యాత్రకు బలం. షర్మిల భాష హుందాగా ఉంటుంది. ప్రధాన విపక్షాల నేతలు కేసీఆర్‌ను ఏకవచనంతో సంబోధించడం కనిపిస్తే, షర్మిల.. 'కేసీయార్ గారు' అనే సంబోధన నుంచి ఏనాడూ జారిన దాఖలాలు కనిపించవు. వాడు, వీడు, అది, ఇది అనే ఏకవచన హీన ప్రయోగాలు రాజకీయ పరిభాషలో సాధారణం అయిన కాలంలో షర్మిల నోటివెంట ఒక్క బూతు పదం కూడా వినిపించకపోవడం ఆమె పాటిస్తున్న పరిమితులకు నిదర్శనం. ఆయా రాజకీయ పార్టీలకు ఇప్పుడు బాధ్యులుగా ఉన్న అనేకమంది నేతలకంటే, విషయపరంగా షర్మిల ఎంతో ఉత్తమం. రాజకీయాలలో ఒకపక్షం వారు విమర్శలు చేసినప్పుడు, ఎదుటి పక్షం వారు ప్రతివిమర్శలు చేయడం ఆరోగ్యకరమైన సంప్రదాయం. కానీ తెలంగాణలో కొంతకాలంగా ప్రతివిమర్శలకు బదులు, ప్రతిగా దాడులు చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్పు వాంఛనీయం కాదు. తలుపులు బద్దలు కొట్టి కోదండరాంను అరెస్టు చేసినా, యాత్రలో ఉన్న బండి సంజయ్‌ను గుంజుకుపోయి గృహ నిర్బంధం చేసినా, కేఏ పాల్ లాంటి విభిన్న నేతలపై భౌతికదాడులకు దిగినా అది ఇక్కడే చెల్లింది. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారనే కారణంతో.. నవంబరు 28న వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో షర్మిల పాదయాత్ర చేస్తున్న సమయంలో ఆమె క్యారవాన్‌పై అధికార పార్టీ నాయకులు పెట్రోల్ చల్లి నిప్పంటించారు. ఆమెకు వ్యతిరేకంగా గుత్పలు, రాళ్లు పట్టుకొని రోడ్డుపై దర్జాగా బైఠాయించారు. ఇవన్నీ పోలీసుల సాక్షిగా బాజప్తాగా జరిగాయి. పైగా దాడులకు దిగిన వారిని వదిలేసి షర్మిలను బలవంతంగా అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని, విద్వేషాలు పెంచుతున్నారని పేర్కొంటూ ఆమె యాత్రకు బ్రేక్ వేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో జరిగింది వేరే కథ. 'షర్మిలకు తెలంగాణలో ఏం పని?' అని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తుండగా, 'షర్మిల ఎప్పటికీ ఆంధ్రా బిడ్డే..' అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. షర్మిలకు ఆంధ్రామూలాలు ఉన్నంత మాత్రాన ఆమెకు తెలంగాణలో పర్యటించే హక్కు లేదనడం విడ్డూరం. హైదరాబాద్‌లో సీమాంధ్రులపై ఈగ వాలనివ్వం అని పదే పదే ప్రకటనలు చేసే టీఆర్ఎస్ నాయకత్వం... షర్మిల విషయానికి వచ్చేసరికి ప్లేటు ఫిరాయించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఒక రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ అధినేతగా షర్మిలకు ఎక్కడైనా పర్యటించే హక్కు, మాట్లాడే హక్కు ఉంటుంది. కానీ టీఆర్ఎస్ నాయకులు ఆమె యాత్రకు అడ్డుపడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కును కాలరాస్తున్నారు.

# గురువులూ...మన్నించండి...

మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అనే గొప్ప దేశం మనది. ఎక్కడ ఉపాధ్యాయులు గౌరవించబడతారో, ఆ సమాజంలో ప్రజలలో సభ్యత, సంస్కారం అంతగా విరాజిల్లుతాయి. తల్లిదండ్రుల తరువాత గురువులను గౌరవించే సంస్కార సమాజం మనది. ఇప్పటికీ ఆ సంస్కృతి బలీయంగానే ఉంది. అనేక మంది సీనియర్ సిటిజన్లుగా ఉన్నవారు కూడా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలలో తమకు చిన్నతనంలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించడం, తమ ఉన్నతికి వారు వేసిన పునాది గురించి నెమరు వేసుకోవడం చూస్తూనే ఉన్నాం. అయితే, విచిత్రంగా ఆ గురువులనే లక్ష్యంగా పెట్టుకుని, వారిపై తీవ్ర ఆంక్షలు విధించే స్థితి నేడు ఆంధ్ర రాష్ట్రంలో నెలకొంది. పాఠశాలలు మూసివేయవద్దని, విలీనాల పేరున పాఠశాలలను విద్యార్థులకు దూరం చేయొద్దని, సంస్కరణల పేరున విద్యా వ్యవస్థను బలహీన పరచవద్దని అడిగిన నేరానికి ఉపాధ్యాయులపై జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. గతంలో ప్రభుత్వాలకు, ఉపాధ్యాయ సంఘాలకు వివిధ సందర్భాలలో అభిప్రాయ బేధాలొచ్చినా, వాటిని చర్చల ద్వారా, సామరస్యంగా పరిష్కరించుకున్న ఉదాహరణలున్నాయి. కానీ, ఇలా ప్రభుత్వమే కర్కశంగా వ్యవహరించిన తీరు ఎన్నడూ చూడలేదు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సిపిఎస్ రద్దు వంటి, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమిస్తున్న ఉపాధ్యాయులను అక్రమ అరెస్టులు చేయించడం, గృహ నిర్బంధాలకు పాల్పడడం, బైండోవరు కేసులు పెట్టడం, పాఠశాలల వద్ద కూడా పోలీసు పహారా పెట్టడం వంటి ప్రభుత్వ విపరీత చర్యలు సభ్య సమాజం, సాధారణ



పౌరులు ఈసడించుకునేవిగా ఉన్నాయి. వీరిపై ఇలా అనుచితంగా ప్రవర్తించడానికి ఉపాధ్యాయులేమైనా రౌడీ షీటర్లనుకుందా ప్రభుత్వం? విద్యార్థులపై ఈ చర్యల ప్రభావం ఏ రకంగా పడుతుంది, ఎలా ఉంటుందనే కనీసమైన ఆలోచన కూడా లేదా ప్రభుత్వానికి? దేశ భవిష్యత్తు పాఠశాలల నాలుగు గోడల మధ్యే నిర్మితమవుతుందని 1966లో విద్యా రంగంపై కొఠారి కమిషన్ తన నివేదిక మొదటి వాక్యంలో పేర్కొంది. ఇక్కడ నాలుగు గోడలంటే నాడు–నేడు పేరున రంగులు, బొమ్మలు వేసిన బయటి హంగులు కాదు. ఆ గోడల లోపల ఉపాధ్యాయులు నేర్పే విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరతారు. నేటి బాలలే రేపటి పౌరులంటారు. అటువంటి బాలలు పాఠశాలల్లో ఎంత బాగా తీర్చిదిద్దబడితే, సమాజం అంత ఉన్నతంగా రూపుదిద్దుకుంటుంది. అక్షరాస్యతలో అగ్ర భాగాన ఉన్న నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్, డెన్మార్క్ వంటి దేశాలే ఆర్థిక, సామాజిక, పౌరుల ఉన్నత ప్రమాణాల వంటి అన్ని రంగాలలోనూ కూడా అగ్ర భాగాన ఉన్నాయి. సమాజంలో విద్యకున్న ప్రాధాన్యత అటువంటిది. కానీ, ప్రపంచ దేశాలతో పోలిస్తే నేడు మన దేశం 73 శాతం అక్షరాస్యతతో 191 దేశాలకు గాను 145వ స్థానంలో ఉంది. అందులో కూడా ఆంధ్ర రాష్ట్రం 67 శాతం అక్షరాస్యతతో దేశంలోని 36 ప్రాంతాలకు గాను 31వ స్థానంలో అధమాన ఉండడం సిగ్గుపడవలసిన విషయం. దాన్ని ఎలా మెరుగు పరచాలా అని ఆలోచన చేయవలసిన ప్రభుత్వం, విచిత్రంగా దాన్ని ఇంకా అగమ్యగోచర పరిస్థితులలోకి నెట్టివేసే విధానాలను అవలంభించడం సమాజ భవిష్యత్తుకు, పురోభివృద్ధికి తీవ్ర ఆటంకంగా నిలుస్తుంది. ప్రభుత్వాలు కొన్ని సందర్భాలలో పొరపాట్లు చేయడం అసహజమేమీ కాదు. కానీ ఆ పొరపాట్లను వేలెత్తి చూపడమే నేరంగా చూడడం అసలైన నేరం. అటువంటి నేరానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోంది. తప్పులు సరిచేసుకోండి మహాప్రభో అని చెప్పిన ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ శాసన మండలి సభ్యుల పట్ల కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించడం, అరెస్టులు చేయడాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలి? ఈ ప్రభుత్వం నేడు ఉపాధ్యాయులకు పాఠాలు చెప్పడం కంటే బోధనేతర పనులు ఎక్కువగా చేయిస్తోంది. బాత్ రూమ్‌ల తనిఖీ, మధ్యాహ్న భోజనం, హాజరు వంటి వివిధ యాప్‌ల పేరున పని భారం పెంచుతోంది. దీనివల్ల సహజంగానే పాఠాలు చెప్పడానికి వెచ్చించే సమయం తగ్గుతోంది. మమ్మల్ని ఈ బోధనేతర పనుల నుండి తప్పించి, పాఠాల మీద సమయాన్ని వెచ్చించే అవకాశం కల్పించండి అని ప్రభుత్వానికి వీరు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం కలగలేదు. సరికదా, ప్రభుత్వం ఆ పనులన్నింటినీ అలాగే ఉంచింది. అయితే తాజాగా బోధనేతర పనులని చెప్పి ఎప్పుడో ఐదేళ్ళకోసారి వచ్చే ఎన్నికల విధుల నుండి వీరిని తప్పిస్తూ ఆగమేఘాల మీద నిర్ణయించింది. దీని వెనుక మర్మమేమిటో కొద్దిగా ఆలోచించేవారెవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఇక్కడ తప్పక గమనించవలసిన అంశం ఒకటుంది. అదేమిటంటే ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయాలి? ఉపాధ్యాయులేం చేయాలనే దాని కంటే పౌర సమాజం ఏం చేయాలనేదే. ఇదేదో మనకు సంబంధించిన సమస్య కాదు అనుకుంటే అది పొరపాటే. సమాజం పురోగమించాలంటే అంతిమంగా ప్రజలే సూత్రధారులు, పాత్రధారులు. ఎవరైనా ఆ పురోగమనానికి అడ్డంకిగా ఉంటే ప్రమాదమే. అందులోనూ ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం అడ్డంకిగా ఉంటే ఇంకా ప్రమాదం. ప్రజల ప్రతినిధిగా ఉండే ప్రభుత్వం చేసిన పొరపాట్లను కూడా అంతిమంగా ప్రజలే సరిచేయాలి. నేడు ఉపాధ్యాయులపై జరుగుతున్న నిర్బంధాన్ని కూడా అదే కోణం నుంచి పరిశీలించాలి. భావిభారత సమాజ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించే గురువులకు అవమానం జరగడమంటే, అది మొత్తం సమాజానికి జరిగినట్లే. అందుకే, గురువులూ... మన్నించండి...మీ పట్ల ప్రభుత్వానికి గౌరవం లేదోమో కానీ, మాకు మాత్రం అపార గౌరవం ఉంది...అని భరోసాగా పౌర సమాజం నిలబడాలి. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్నత స్థానం వుందన్న వాస్తవాన్ని గుర్తించి ప్రభుత్వం ఇప్పటికైనా కనీస సంస్కారాన్ని ప్రదర్శించడం వివేకం అనిపించుకుంటుంది.

# కార్పొరేట్లపై అధిక పన్నులు వేస్తేనే సంక్షేమం సాధ్యం

మనది చాలా వేగంగా వృద్ధి చెందుతున్న దేశం అని అధికారులు చాలా గొప్పలు చెప్పుకుంటున్నారు. కాని ఇక్కడ ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ చర్యలు చాలా హీన స్థాయిలోనే కొనసాగుతున్నాయి. నిజానికి మన దేశానికి సంబంధించి పన్ను–జిడిపి నిష్పత్తి కేవలం 18.08 మాత్రమే. అంటే సంక్షేమం అమలు చేసే దేశాలలో చాలా దిగువన మనం ఉన్నాం. ప్రపంచవ్యాప్తంగా సంక్షేమ విధానాలను అమలు చేసే దేశాల అనుభవాలను పరిశీలిస్తే పన్ను–జిడిపి నిష్పత్తిని గణనీయంగా పెంచి పెట్టుబడిదారుల నుండి అదనంగా పన్నులను వసూలు చేసినప్పుడే సంక్షేమం సాధ్యపడింది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత ముఖ్యంగా యూరప్‌లోని సంపన్న పెట్టుబడిదారీ దేశాల ప్రభుత్వాలు ఆ నాడు సోవియట్ యూనియన్ లో అమలు జరుగుతున్న సంక్షేమ విధానాలను తామూ అనుసరించడం మొదలుబెట్టాయి. నిజానికి అటువంటి విధానాలకు పెట్టుబడిదారీ విధానం పూర్తిగా వ్యతిరేకం. అయినా వాటిని అవి ఆమోదించక తప్పలేదు. కారణం ఆ దేశాలు యుద్ధం కారణంగా బలహీనపడివున్నాయి. పైగా కార్మికవర్గ ఆగ్రహం పెల్లుబుకుతోంది. అంతేగాక తూర్పు యూరప్ వైపు నుండి సోషలిజం ప్రభావం విస్తరిస్తోంది. ఇన్ని విధాలుగా ప్రమాదంలో పడిన తన ఉనికిని కాపాడుకోడానికి ఆ సంపన్న పెట్టుబడిదారీ దేశాలు సంక్షేమ విధానాలను అనుసరించవలసి వచ్చింది. ఒకసారి పరిస్థితి మళ్ళీ పుంజుకున్న తర్వాత సంక్షేమ విధానాల పట్ల వాటికున్న వ్యతిరేకత మళ్ళీ బాహాటంగా బైటపడింది. ఆ సంక్షేమ చర్యలనన్నింటినీ రద్దు చేయడానికి ప్రయత్నించినా, కార్మికుల ప్రతిఘటన కారణంగా ఆ విషయంలో పెట్టుబడిదారీ వర్గం ఆశించిన మేరకు సంక్షేమ చర్యలను రద్దు చేయలేకపోయింది. మార్గరెట్ థాచర్ వంటి నాయకురాలు సైతం ఎంత ప్రయత్నించినా, బ్రిటన్ లోని జాతీయ ఆరోగ్య సేవల వ్యవస్థను రద్దు చేయలేకపోయింది. నిజానికి తాను ఏ చర్యలనైతే రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నదో, సరిగ్గా ఆ చర్యల కారణంగానే పెట్టుబడిదారీ వ్యవస్థ తన అసలైన, కొల్లగొట్టే స్వభావాన్ని కప్పిపుచ్చి, ప్రజల సంక్షేమం గురించి పాటుపడే వ్యవస్థగా తన ఉనికిని సమర్ధించుకోగలిగింది. అదే విచిత్రం. ఒకసారి సంక్షేమ విధానాలను అమలు చేయడం మొదలుపెట్టాక, వాటిని అమలు చేయడం కోసం అంతకు ముందరి కాలంలో కన్నా, ఎక్కువ శాతం పన్నులు విధించాల్సి వచ్చింది. యూరప్ లోని దేశాలు విధించే పన్నులు ఆ దేశాల జిడిపిలతో పోల్చి చూసినప్పుడు తక్కిన ప్రపంచంలోని దేశాలకన్నా అధికంగా ఉన్నాయి. ఒక్క క్యూబాలో మాత్రమే అంతకన్నా అధికంగా పన్నులు ఉన్నాయి. ఆ దేశంలో అమలు జరిగే సంక్షేమ విధానాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. కమ్యూనిస్టు దేశాలు సంక్షేమం కోసం అధిక పన్నులు వసూలు చేయడం ఎవరికీ ఆశ్చర్యం కలిగించదు. కాని ఇప్పటికీ పశ్చిమ యూరప్ దేశాలు అధిక శాతం పన్ను వసూలు చేయడం చెప్పుకోదగ్గ విషయం. పన్ను–జిడిపి నిష్పత్తి రీత్యా అందరికన్నా అధికంగా 46.2 శాతంతో ఫ్రాన్స్ ముందున్నది. డెన్మార్క్ (46.0), బెల్జియం (44.6), స్వీడెన్ (44.0), ఫిన్లాండ్ (43.3), ఇటలీ (42.4), ఆస్ట్రియా (41.8) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. రాజ్యంలో సంక్షేమం నడవాలంటే భారీగా పన్నులు విధించక తప్పదు. అంటే మార్కెట్ ద్వారా జరిగే ఆదాయ పంపిణీ క్రమంలో ప్రభుత్వం బలంగా జోక్యం చేసుకోవలసిందే. ఈ రోజు ప్రపంచంలో జిడిపి రేటు వేగంగా వృద్ధి చెందుతున్న దేశాల సరసన ఈ యూరప్ దేశాలు ఏవీ లేవు. నిజానికి రెండో ప్రపంచ యుద్ధం తర్వాత దశాబ్దాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ వేగంగా పెరుగుతూ వచ్చిన ఆ "పెట్టుబడిదారీ స్వర్ణయుగం" కాలంలో సైతం ఈ యూరప్ దేశాల జిడిపి అంత గొప్పగా వృద్ధి చెందినదేమీ లేదు. పైగా, 2008లో హౌసింగ్ బబుల్ పేలిపోయిన తర్వాత ఈ దేశాల జిడిపి మరీ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఐనప్పటికీ, పన్ను–జిడిపి నిష్పత్తి తక్కిన దేశాల కన్నా అధికంగా కొనసాగుతోంది. మనది చాలా వేగంగా వృద్ధి చెందుతున్న దేశం అని అధికారులు చాలా గొప్పలు చెప్పుకుంటున్నారు. కాని ఇక్కడ ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ చర్యలు చాలా హీన స్థాయిలోనే కొనసాగుతున్నాయి. నిజానికి మన దేశానికి సంబంధించి పన్ను–జిడిపి నిష్పత్తి కేవలం 18.08 మాత్రమే. అంటే సంక్షేమం అమలు చేసే దేశాలలో చాలా దిగువన మనం ఉన్నాం. పై వివరాలన్నీ పరిశీలిస్తే మూడు సంగతులు స్పష్టం ఔతున్నాయి. మొదటిది: జిడిపి వృద్ధి రేటు బాగా ఎక్కువగా ఉంటే దాని కారణంగా పోగుబడే సంపద దిగువకు ప్రవహిస్తుంది అన్న సిద్ధాంతం పూర్తిగా డొల్ల అని తేలిపోయింది. ఏ విధమైన నియంత్రణా లేకుండా పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగితే దాని వలన అత్యధిక ప్రజానీకపు సంక్షేమం ఏ విధంగానూ మెరుగుపడదు. పెట్టుబడిదారీ వ్యవస్థ తన మనుగడ కొసాగించాలంటే అందుకు కార్మికుల రిజర్వు సైన్యం – అంటే నిరుద్యోగులు – ఉండడం తప్పనిసరి. నిరుద్యోగం ఉంటేనే కార్మికుల జీతాలను తక్కువ స్థాయిలో ఉంచవచ్చు. వేతనాలు ఎంత తక్కువ స్థాయిలో ఉంటే పెట్టుబడిదారులకు దక్కే అదనపు విలువ అంత ఎక్కువగా ఉంటుంది. శ్రామికవర్గ ఉత్పాదకత ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువ వాటా పెట్టుబడిదారులకూ, వారి తాబేదారులకూ అందుతుంది. ఆ ఉత్పాదకతకు కారణమైన కార్మికవర్గానికి దక్కే వాటా మాత్రం తగ్గిపోతూ వుంటుంది. ఒకవేళ ఎక్కడైనా కార్మికవర్గం బలంగా పోరాడి మెరుగైన వేతనాలను సాధించుకుంటే అక్కడ ప్రభుత్వాలు ఆ వేతనాలను చెల్లించడానికి తాము విధించే పన్నుల శాతాన్ని పెంచడం అనివార్యం ఔతుంది. అంటే ఎక్కడైనా కార్మికవర్గం పోరాడి మెరుగైన వేతనాలను సాధించుకోవలసిందే తప్ప జిడిపి వృద్ధి బాగా ఉండినందువలన వారి వేతనాలు వాటంతట అవే పెరగడం అనేది ఎక్కడా జరగదు. పన్ను–జిడిపి నిష్పత్తి బాగా తక్కువగా ఉన్నప్పటికీ, ఆ దేశంలో జిడిపి వృద్ధి రేటు గనుక బాగా ఎక్కువగా ఉంటే అప్పుడు ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని, వాటితో సంక్షేమ చర్యలు చేపట్టవచ్చునని కొందరు నమ్ముతారు. ఇది పూర్తిగా పొరపాటు. ఒక దేశం సంక్షేమ రాజ్యంగా మారడం అనేది గుట్టుచప్పుడు కాకుండా జరిగేదీ కాదు, ఎవరో కొందరి దయా గుణాల ప్రదర్శన ఫలితమూ కాదు. అది ఒక విధాన మార్పు ఫలితంగా మాత్రమే సాధ్యం. సంక్షేమానికి అవసరమైన మేరకు పన్నులను పెంచే వైఖరి అందులో ఒక భాగమే. ఇక రెండవ సంగతి: జిడిపి వృద్ధి దానంతట అదే సంక్షేమ చర్యల వైపు దారి తీయదు సరికదా, జిడిపి వృద్ధి రేటు పట్ల ఆరాధనా భావం కలిగివుండడం వలన అది సంక్షేమ రాజ్యంగా మారడానికి ఆటంకంగా ఉంటుంది. పెట్టుబడిదారులకు ఆర్థిక వనరులను ఎక్కువగా అందిస్తే వాళ్ళు భారీగా పెట్టుబడులు పెడతారని, అప్పుడు ఆర్థికవృద్ధి మరింత ఎక్కువగా జరుగుతుందని ఈ ఆరాధకులు ప్రచారం చేస్తారు. పెట్టుబడిదారులకు ఇచ్చేబదులు సంక్షేమ చర్యలకు ఖర్చు చేయడం వలన ఆర్థికవృద్ధి కుంటుబడుతుందని వారు అంటారు. కేవలం ప్రచారం కోసం పాటుపడేవారు సంక్షేమ చర్యలకు పూనుకుంటారని, "ఉచితాలు" ప్రజలకు పంచి పెడతారని, ఆ విధంగా చేయడం ఆర్థిక వనరులను వృధా చేయడమే ఔతుందని, కొందరి తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆర్థిక వృద్ధిని బలి చేయడమేనని వారు విమర్శిస్తుంటారు. జిడిపి వృద్ధి పట్ల ఈ విధంగా ఆరాధనాభావం ప్రదర్శించేవారు పన్ను–జిడిపి నిష్పత్తిని బాగా తక్కువగా ఉంచాలని, అలా గనుక చేయలేకపోతే, అది పెట్టుబడిదారుల "చొరవ"ను దెబ్బ తీస్తుందని, అప్పుడు వారు పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడతారని, దాని ఫలితంగా జిడిపి వృద్ధి దెబ్బ తింటుందని వారు వాదిస్తారు. ఈ తరహా వాదన పూర్తిగా తప్పు. తమ వద్ద ఎక్కువగా ఆర్థిక వనరులు ఉన్నంత మాత్రాన పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి సిద్ధం కారు. మార్కెట్ ఏ మేరకు పెరిగే అవకాశాలు ఉన్నాయన్న అంచనాపై ఆధారపడి వారు పెట్టుబడులు పెట్టడానికి పూనుకుంటారు.

## కాలినడకన శబరిమలకు వెళ్తున్న అయ్యప్పలు



కారంపూడి.. డిసెంబర్08..ప్రజాపాలన... ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రం ఖమ్మం నుండి 12 మంది అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు కేరళ లోని అయ్యప్ప సన్నిధానం వరకు కాలినడకన వెళుతున్నారు. మంగళవారం రాత్రి కారంపూడి కి చేరుకుని వినుకొండ రోడ్ లోని గంగమ్మ గుడి ప్రాంగణంలో బస చేయడం జరిగింది. స్వాముల పాదయాత్ర కారంపూడి నుండి వినుకొండ మీదుగా గన్నవరం, చెన్నై మీదుగా కేరళ చేరుకుంటుందని అన్నారు. ఈ పాదయాత్ర సుమారు 45 రోజులు పాటు జరుగుతుందని తెలిపారు.

## ప్లాస్టిక్ వేస్టేజ్ రా మెటీరియల్ కంపెనీని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వేస్టేజ్ రా మెటీరియల్ కంపెనీని శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారం భించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు

## అగ్ని బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన బండారు



అమలాపురం డిసెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి :కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం లక్ష్మీపోలవరం గ్రామంలో అగ్నిప్రమాదం నిన్న రాత్రి బుధవారం జరిగింది. ఈ ప్రమాదంలో బాధితులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. వారికి గురువారం మోటూరి శ్రీనివాస్, యనమదల పల్లంశెట్టి కుటుంబాలకు ఆర్థిక సాయంతోపాటు, నిత్యవసర సరుకులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు చేతులు మీదుగా అందించారు. తదుపరిబాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి అండగ వుంటామని, తెలియజేశారు. జరిగిన ఆస్తి నష్టంపై సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ సాయం అందేలా చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలను అదుకోవాలని, అలాగే వారికి పక్కా ఇళ్ళు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని సత్యానందరావు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైట్ల రవి ప్రసాద్, కడలి లచ్చన్న, దోమ్మేటి శ్రీనివాస్, అత్తిలి వేంకటేశ్వరరావు, కూన్నపరెడ్డి సూరిబాబు, వనుము నాగరాజు, భైరశెట్టి రాధాకృష్ణ, కడలి గోవింద్, కడలి కొండయ్య, కొప్పినీడి ఆదినారాయణ, వెల్లమర్తి రాంబాబు, దోంగ శ్రీనివాస్, యనమదల చంటి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్ కలిసిన వక్ఫోర్డు అధ్యక్షులు. షేక్ అబ్దుల్ ఖాదర్



అమలాపురం డిసెంబర్ 08 ప్రజాపాలన. :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు నూతనంగా వక్ఫోర్డు అధ్యక్షులుగా నియమితులైన షేక్ అబ్దుల్ ఖాదర్ తో పాటు సభ్యులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా ఆయన గురువారం అమలాపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ఇతర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూకానమ్మ తిరుణాల మహోత్సవంలో మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని చింతలపాడు గ్రామంలో నూకాలమ్మ తిరుణాల తిరుణాల మహోత్సవం అంగరంగ వైభ వంగా ప్రారంభమైంది ఈ తిరుణాల మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలు తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూగ్రా మంలో అమ్మవారి తిరునాళ్ళు మూడు రోజులపాటు అంగరంగా వైభవంగా జరుపుకోవడం ఈ గ్రామ ఆన వైతిగ్రామ దేవతగా నూకానమ్మ అమ్మవారి ఆశీస్సు లు గ్రామ ప్రజలపై సదా ఉండాలని కోరుకున్నారు

## షాలోమ్ ప్రార్ధన మందిరము ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అడబాల రామాంజనేయులు





జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో షాలోమ్ ప్రార్థన ఫౌండర్స్ పి. లక్ష్మీకాంతం విజయ కుమారి ఆధ్వర్యంలో ప్రార్థన మందిరాన్నినిర్మించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం దైవజనులు రెవ. ఎన్ రత్నకుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు ఆదేశలు మేరకు ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులుపాల్గొన్నారు. షాలోమ్ ప్రార్ధనమందిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా ఏ ఎల్ సి బోర్డు నెంబర్ సిహెచ్. మాణిక్యాలరావు, పాల్గొన్నారు.సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంత పెద్ద చర్చ్ నిర్మాణం చేయడం చాలా ఖర్చుతో కూడుకున్న పని అని ఇంతటి నిర్మాణాన్ని చేపట్టిన పి. లక్ష్మీకాంతం, విజయ కుమారి,కి ధన్యవాదాలు తెలియజేసుకుంటు మీ యొక్క నిర్మాణం భాగంలో మేము కూడా సహాయం చేయడానికి ముందుకు వస్తామనిహామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందనిఆయన తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కట్టుంగ సెయింట్ పాల్ లూథరన్ చర్చ్ సంఘ కాపరి రేవ. చిట్టిబాబు, సువార్త పాల్, యోబు, పీటర్, జగ్గంపేట ఫెలోషిప్ పాస్టర్స్ మరియు ఇతర సంఘ దైవజనులు,షాలోమ్ ప్రార్ధన మందిరం సంఘవిశ్వాసులు, గ్రామస్తులు షాలోమ్ యూత్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## మండపేట గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో 6612 గృహ నిర్మాణాలు పనులు వేగవంతం చేయాలి: జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర.



మంగపేట డిసెంబర్ 08 ప్రజాపాలన ప్రతినిధి: మండపేట గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో గృహ నిర్మాణపు పనులు వేగవంతం అయ్యేవిధంగా తగు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ హిమాష్న శుక్ల తెలిపారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర తో కలిసి మండపేట అర్బన్ రూరల్ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండపేట జగనన్న లేఅవుట్ లో కావాల్సిన బ్రిక్ యూనిట్ కు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లేఅవుట్ల లివిలింగ్ కోసం కావలసిన గ్రావెల్ కు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్, బోర్ వెల్ లకు సంబంధించి ఆయా శాఖల ద్వారా అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ మండపేట అర్బన్ రూరల్ ప్రాంతాల్లో మొత్తం 6612 గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వీటి నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. గృహ నిర్మాణాల విషయంలో సమయానుకూలంగా జిల్లా కలెక్టర్ సహకారం బావుందని కాంట్రాక్టర్లు ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణపు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె బాబురావు, మండపేట హౌసింగ్ డిఈ కె ఎస్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు వయసును బట్టి రక్తహీనత.. నివారించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా



అమలాపురం డిసెంబర్08 ప్రజాపాలన ప్రతినిధి.:జిల్లాలో గర్భిణీ మరియు కౌమార దశలో ఉన్న స్త్రీలలో రక్తహీనత తగ్గించేందుకు తగు చర్యల తో పాటు వారికి రక్త హీనత మరియు దాని పర్యవసానాల పై అవగాహన కల్పించాలని చేపట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోజు గురువారం ఉదయం సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ ప్రాధాన్యత సూచికలపై ప్లానింగ్ కార్యదర్శి జి విజయ్ కుమార్ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కి జిల్లా కలెక్టర్ స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల 8 ప్రాధాన్యత అంశాలైన గర్భిణీ స్త్రీ రక్తహీనత పరీక్ష స్థితి, 15 నుంచి 49 సంవత్సరాల వయసు గల గర్భిణీ స్త్రీలలో రక్తహీనత, 10 నుండి 19 సంవత్సరాల వయసు గల కౌమార స్త్రీలలో రక్తహీనత, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉండి బరువు తక్కువ ఉన్న పిల్లలు, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉండి పెరుగుదల ఆగిపోయిన పిల్లలు, స్కూల్ నుంచి డ్రాప్ అవుట్ విద్యార్థులు, జిల్లాలోని స్కూల్స్ లో వాడుకలో ఉన్న టాయిలెట్లు వాటికి సంబంధించిన సమస్యలు మరియు పరిష్కారాలు,మరియు జిల్లాలోని స్కూల్స్ లో ప్రాథమిక మౌలిక సదుపాయాలు వాటికి సంబంధించిన సమస్యలు మరియు పరిష్కారాలు గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు కౌమార దశలో ఉన్న స్త్రీల లో రక్తహీనత నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషణ పథకం పూర్తి స్థాయి లో అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అంగన్వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ ఉండాలని, రక్తహీనతపై రిగ్రెసివ్ క్యాంపెయిన్ చేయాలని అవసరమైతే గ్రామ మరియు వార్డ్ సెక్రటేరియట్ సిబ్బందిని మరియు వాలంటీర్లని ఉపయోగించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గర్భిణీ స్త్రీలకి మొదట 90 రోజులు చాలా కీలకమని ఈ దశలో ఫోలిక్, ఐరన్ మాత్రలుమరియు విటమిన్ సీ మాత్రలు రక్తహీనత ఉన్న స్త్రీలు ఉపయోగించేలా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రచారం చేయించాలని డిఎంహెచ్వో మరియు ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ స్కూల్స్ లో కట్టడం పూర్తయి ఇంకా వినియోగంలోకి రాని టాయిలెట్స్ ని వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర ఐసిడిఎస్ పిడి జి సత్యవాణి మరియు డిఎంహెచ్వో భరత లక్ష్మి అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని మూడవ వార్డు పుట్ట బజార్ నందు పది ల క్షల రూపాయలతో నిర్మించబోయే రోడ్డు నిర్మాణ పను లకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారుఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రామాల్లో పట్ట ణంలో తగిన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్య మన్నారు,అభివృద్ధి ప్రజా సంక్షేమమే రెండుకళ్ళగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నా రని,దానిలో భాగంగా పట్టణంలో రూపురేఖలను మా ర్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకు రావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు,ఈ సందర్భం గా మూడో వార్డు నందు పుట్టబజార్ నందు స్థానికు లు శిథిల వ్యవస్థకు చేరుకున్న రోడ్డు సమస్య గురించి స్థానిక కౌన్సిలర్ కాశీ అనురాధ కిషోర్ కి తెలుపగా వా రు ఆ సమస్యను నా దృష్టికి తీసుకురావడంతో స్పం దించి నూతన రోడ్డు వేయించడం జరుగుతుందని అ న్నారు,నేడు ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరి గిందని తెలిపారు. అదేవిధంగా దాదాపు 30 సం నుం చి రోడ్డు కొంత భాగం ప్రవేట్ ల్యాండ్ గా ఉండిపోవ డంతో వారితో మాట్లాడి ఆ సమస్యను కూడా పరిష్క రించడం జరిగిందని తెలిపారు,అనంతరం కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణం చే యాలని,ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి స్థా నికులకు అందుబాటులోకి తీసుకొని వస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,స్థానిక వార్డు కౌన్సిలర్ అనురాధ కిషోర్,ప ట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ),ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్,కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర, పూసల పుల్లారావు,స్థానిక నాయకులు పందిటి కో టేశ్వరరావు,షైక్ పెంటు,చిరంజీవి,సుంకర ఆంజనే యులు,తదితర నాయకులు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధిపట్ట ణం లోని అశోక్ నగర్ అమరేంద్రపురి లో వేంచేసి యున్న శ్రీ మహిమ సాయి ఆలయంలో శ్రీ నర్మదా బాలలింగ విగ్రహ ప్రతిష్ట – శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్ర తిష్ట మహోత్సవంలో శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం ఎమ్మెల్యేకి వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి – స్వామి వారి శేష వ స్త్రంతో సత్కరించారు ..ఈ కార్యక్రమంలో స్థానిక వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## నక్క సునీల్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పులపర్తి రవికుమార్ జన్మదిన వేడుకలు



పి. గన్నవరం డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి. :పి. గన్నవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పులపర్తి నారాయణమూర్తి ఏకైక కుమారుడు పులపర్తి రవికుమార్ జన్మదిన వేడుకలను పి గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు వేడుకకు పి గన్నవరం నియోజకవర్గ నలుమూలల గ్రామాల నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి నామన రాంబాబు, మరో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డొక్కా నాగబాబు మరియు జిల్లా పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి సంసాని పెద్దిరాజు, అమలాపురం పార్లమెంటు మెయిన్ కమిటీ కార్యనిర్వహకార్యదర్శి , నక్కా సత్యనారాయణ వైస్ ఎంపీపీ. నేలపుడి దామోదర్ తెలుగు యువత సెక్రెటరీ పెచెట్టి ఈశ్వర్,టీఎన్ఎస్ఎఫ్ అధికారా ప్రతినిధి కట్టా ప్రభాకర్, ఏస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి పెదపూడి రాము మండల కార్యదర్శి యల్లమెల్లి నాగేంద్ర , గుత్తుల రామకృష్ణ , చీకట్ల రామకృష్ణ పితాని రాంబాబు,తవిటికి బుజ్జి ,ముషిని వెంకటేష్,శివయ్య,నేతల విజయ్, యాల్ల శ్రీను,నల్లే రమేష్, కుకునిరి సుబ్రమణ్యం, కడిమి బన్నీ, మోసుగంటి.రమేష్, బొంతు శ్రీను , గుబ్బల తాతరావు, కడల శ్రీనివసరావు, కడలి నాగరాజు,కడలి సత్య ప్రసాద్, పసుపులేటి దుర్గరావు, పితాని రమ సత్యనారాయణ, కొప్పనతి శేషు బాబు, బొమ్మిడి ప్రసాద్,గుమ్మడి వెంకటేష్, పులపర్తి వెంకటేశ్వరరావు బ్రదర్స్ మరియు వివిధ గ్రామల నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుంచే బాబాయ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి విశ్వరూప్




ఉప్పలగుప్తం డిసెంబర్ 08 ప్రజాపాలన ప్రతినిధి.:అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామంలో కుంచే బాబాయ్ కుటుంబాన్ని గురువారం మంత్రి విశ్వరూప్ పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచే బాబాయ్ వారి సతీమణి కుంచే శారదా గత నెల నవంబర్ 30 వ తారీకు వ ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ బాబాయ్ కుటుంబం పరామర్శించి కుంచే శారద గారి మృతికి సంతాపం తెలిపి చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వలసలకు రెడీ! గోకవరం మండలంలో త్వరలోనే అధికార పార్టీని వీడి టిడిపి జనసేన పార్టీలోకి ఫిరాయింపులు ఇద్దరు సర్పంచులు ఇదే బాటలో..?

గోకవరం ప్రజాపాలన డిసెంబరు 8: మూడేళ్ల వైసీపీ పాలన తర్వాత రాజకీయ సమీకరణాలు మార్పు కనిపిస్తుంది పంచాయితీలను నిర్వీర్యం చేయడం నిధులు లేకుండా చేస్తుండడంతో ఇప్పటికే ఆ పార్టీపై విపరీతమైన వ్యతిరేకత నెలకొంది సొంత పార్టీ వారే ఇదేం పాలన నిట్టూరున్నారు ఈ క్రమంలో గోకవరం మండలంలో రానున్న రోజుల్లో రాజకీయ సమీకరణాలు వేగవంతంగా మారుతున్నాయి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు మూడున్నరేళ్ళు దాటడంతో వివిధ పార్టీలా నాయకులు పార్టీలు పీరాయించేందుకు నెమ్మది నెమ్మదిగా పాములు కదుపుతున్నారు ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నాయకుల్లో ఎక్కువమంది ఆ పార్టీని వీడెందుకు ఇతర పార్టీ నాయకులతో సన్నిహితంగా మెలుగుతున్నట్లు సమాచారం పార్టీలో ఉన్న తమకు ఇంతకాలం సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో పార్టీని విడబోతున్నామని వారు చెబుతున్నారు అలాగే నియోజవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు మాతో సక్యతగా లిమెలగడంలి లేదంటూ మరి కొంతమంది వైసిపి నాయకులు మాతోనే ఆవేదనలు ఇతరులు వద్ద వెళ్లి చెబుతున్నారు దీంతో వారు పార్టీలో ఈమడలేక ఇతర పార్టీలో చేరెందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది గతంలో ఏ పార్టీ నుంచి బయటకువచ్చా వైసీపీలో చేరారు తిరిగి అదే పార్టీకి చేరెందుకు ఆ నాయకులు సిద్ధమైనట్లు సమాచారం దీనికోసం ఇప్పటికే పార్టీల ముఖ్య నాయకులు సంప్రదింపులు కూడా జరుపుకున్నట్లు తెలిసింది కాగా మండలంలో ఇద్దరు సర్పంచులు కూడా వైసీపీని వీడి ఇతర పార్టీలో చేరెందుకు సముఖంగా ఉన్నట్లు విశ్వేషణీయ సమాచారం గోకవరంలో కూడా కొంతమంది అధికార పార్టీ నాయకులు ఆ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు సమాచారం సంక్రాంతి వెళ్లాక వీరు జనసేన లేదా టిడిపిలోకి చేరేందుకు నిర్ణయించుకున్నారు కొద్ది రోజుల్లో అధికార పార్టీ నుంచి వలసలు ప్రారంభం అయ్యే అవకాశం కనిపిస్తుంది

## కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయి ఎంపికైన పవన్ దుర్గాప్రసాద్



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 8 :స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గోకవరం మండలంలోని పెంటపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన చేన్నిబోయిన పవన్ దుర్గాప్రసాద్ 8వ తరగతి కాకినాడ డి ఎస్ డి ఏలో జిల్లాస్థాయిలో కబడ్డీ పోటీలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి పవన్ దుర్గాప్రసాద్ ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏలమర్తి వెంకన్న తెలిపారు గురువారం వెంకన్న ఆధ్వర్యంలో పాఠశాల లో పవన్ దుర్గప్రసాద్ ని గోకవరం మండలం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు అభినందించారుఈసందర్భంగాఎంపీపీ పవన్ దుర్గాప్రసాద్ కి 500 రూపాయలు నగదు ఖరీదైన పెన్నులు బహుకరించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని పవన్ దుర్గాప్రసాద్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సుంకర వెంకటరమణ పి ఎం సి చైర్మన్ గుర్రం దుర్గాప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ ఎం ప్రసన్న మాజీ సర్పంచ్ శివరామకృష్ణ ఎంపీటీసీ గండికోట రామకృష్ణ నక్క పాండురంగ రామాంజనేయులు ఉపాధ్యాయులు నాగేంద్రబాబు జగదీష్ పాల్గొన్నారు

## బాధితులను పరామర్శించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి డిసెంబర్ 8: గోకవరం మండలం పెంటపల్లి గ్రామానికి చెందిన బండి లోవలక్ష్మీ కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారిని వారి కుటుంబాన్నీ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వైసీపీ నాయకులు ప్రారమర్శించి ప్రగాఢసానుభూతితెలిపారు మరియు పెంటపల్లి గ్రామం ఎంపీటీసీ 2 గండికోట వెంకటరమణ రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు కవడంతో వారిని కూడా పరామర్శించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వైసిపి గోకవరం మండల కన్వీనర్ పాటి రాంబాబు వైసిపి సీనియర్ నాయకులు సుంకర వెంకట రమణ కర్రి శివరామకృష్ణ పాండురంగ గారబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఆర్ సిఇటి 2022లో స్టేటు 2 ర్యాంకు సాధించిన కాకర ముత్యాలరావు



గోకవరం ప్రజా పలన ప్రతినిధి డిసెంబర్ 8 : తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, తిరుమలాయపాలెంనకు చెందిన కాకర వెంకటేశ్వర్లు పైడితల్లి ల కుమారుడు కాకర ముత్యాలరావు పి హెచ్ డి కోర్స్ కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఏపీ ఆర్ సి ఇ టి 2022 లో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకును సాధించాడు.హిందీ విభాగంలో స్టేట్ -2 వ ర్యాంకును సాధించినందుకు. గ్రామ పెద్దలు అభినందనలు తెలియచేశారు. గీత కార్మికుని కుమారుడైన ముత్యాలరావు హిందీ విభాగంలో స్టేట్ 2 వ ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందించారు.ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు కారకు ప్రిపేర్ అవుతున్న ఇతను హిందీ సాహిత్యం పట్ల తనకున్న ఇష్టంతో ఎంతోమంది విద్యార్థులకు ఓట్ మరియు డి.ఎస్సీ అభ్యర్థులకు హిందీ సాహిత్యంకు సులభంగా అర్థమయ్యేట్లు బోధన చేస్తున్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న..



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంమణికర్ణిక యువజన సంఘం ప్రెసిడెంట్ గున్నాబత్తుల అనూష మాట్లాడుతూ... గండేపల్లి మండలం జెడ్.రాగంపేట గ్రామంలో ఉన్న అలమండ లక్ష్మణ్ కుమార్ మరియు కావ్య దంపతుల ఏకైక కుమార్తె ప్రన్య వయసు మూడు సంవత్సరాలు.... పాప ఆడుకుంటూ సెప్టెంబర్ 27వ తారీకు నా తల్లిదండ్రుల వృత్తి రజక వృత్తి అవ్వడం తో పాప ఆడుకుంటూ కాస్టిక్ యాసిడ్ పౌడర్ని కొంచెం తినడం జరిగింది.. దానితో పాప కి వాంతులు అవ్వడంతో రాజమండ్రి ప్రైవేట్ హాస్పిటల్లో రెండు మూడు హాస్పిటల్ లో నెల 15 రోజులు తిప్పి చికిత్స చేయించారు సుమారుగా 5 లక్షల పైనే తల్లిదండ్రులకు ఖర్చు అవ్వడం జరిగింది తర్వాత వైజాగ్ , కే జీ హెచ్ హాస్పిటల్ కి డాక్టర్స్ రిఫర్ చేశారు సుమారు రెండు నెలల్లో వైజాగ్ కేజీహెచ్ లో కూడా ట్రీట్మెంట్ చేయడం జరిగింది అయినప్పటికీ పాప ఆరోగ్యం స్థిరపడలెదు పేగులు కాళిపోయాయని డాక్టర్స్ చెప్పడం జరిగింది ఇప్పుడు తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ కి ఆపరేషన్ కోసం రిఫర్ చేయడం జరిగింది. తల్లిదండ్రులు నాలుగు నెలల నుంచి పాపతోనే తిరగడం వల్ల రెక్కఆడితే కానీ డొక్క ఆడని పరిస్థితి లో ఉన్న తల్లిదండ్రులు పాప చుట్టూ తిరగడం వల్ల వాళ్ళ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా క్షీణించింది ప్రస్తుతం పాపకి బయట తీసుకోవాల్సిన మెడిసిన్స్ కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నారు కాబట్టి సుమారుగా ఇంకా పాపకి మూడు నాలుగు లక్షలు ఖర్చు అవుతుంది కాబట్టి దాతలు ఎవరైతే ఉన్నారో ప్రతి ఒక్కరు కూడా పాప తండ్రి ఎకౌంటు ఫోన్ పే నెంబర్ డీటెయిల్స్ ఇవ్వడం జరుగుతుంది మీరు తోచినంత సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను మీరు వేసే ప్రతి రూపాయి కూడా పాపకి చాలా విలువ అవుతది కాబట్టి ప్రతి ఒక్కరు సహాయం చేయవలసిందిగా కోరుచున్నాను.... ఫోన్ పే నెంబర్ అలమండ లక్ష్మణ్ కుమార్ 8985768985...

## రాష్ట్రస్థాయికి ఎంపిక



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాఠశాల క్రీడాకారుల ఎంపికలు బుధవారం డీఎస్సీ మైదానం కాకినాడలో జరిగినాయి దీనిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జగ్గంపేట విద్యార్థి విద్యార్థులు అండర్ 14 అండర్ 17 కబాడీ విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచినారు దీనిలో ముగ్గురు విద్యార్థులు అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు కబడ్డీ అండర్ 17 విభాగంలో పాలిక భవాని జి సాత్విక ఎంపికైనారు వీరు విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు అండర్ 14 కబాడీ విభాగంలో ఎం వెంకట దుర్గా మహాలక్ష్మి ఎంపికైనది చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది గ్రామ వైస్ సర్పంచ్ బండారు రాజా ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలు మనిషికి ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి కనబరచాలని అన్నారు జగ్గంపేట పాఠశాల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు కమిటీ చైర్మన్ కాపారపు వెంకటరమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వివి సత్యనారాయణ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జోగేశ్వరరావు సీనియర్ ఉపాధ్యాయులు సత్తిరాజు అప్పారావు కృష్ణమోహన్ రామకృష్ణ పాండవులు పాఠశాల సిబ్బంది వీరందరికీ అభినందనలు తెలియజేశారు పాఠశాల పీడీ మురళి కుమార్ మరియు శివ వీరికి అభినందనలు తెలియజేశారు

## పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణ దృష్టిలో పెట్టుకొని ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయటం అభినందనీయం



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి. )పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణ దృష్టిలో పెట్టుకొని ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయటం పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు.ఎస్పీ రవిశంకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం పోలీస్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయించడం అభినందనీయ మని కలెక్టర్ శివశంకర్ లో తే టి అన్నారు.పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకుని పోలీస్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేశాం ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు.పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీస్ ఫుడ్ కోర్ట్(%ాశీశ్రీఱవ ఖీశీశీ జశీబతీ%)ను ప్రారంభించిన పల్నాడు జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ శివశంకర్ లోతేటి ఐఏఎస్ . ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి మాట్లాడుతూ ఎస్పీ రవిశంకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయించడం శుభపరిణామం.నిరంతరం తమ సిబ్బంది సంక్షేమం కోసం ఆలోచించే అధికారి ఉండటం పోలీస్ సిబ్బంది అదృష్టం. ప్రస్తుతానికి ఈ ఫుడ్ కోర్ట్ పోలీస్ సిబ్బంది కొరకు ఏర్పాటు చేయడం జరిగినదని విన్నాం,భవిష్యత్తులో ఎస్పీ ,మేము కలసి ఇద్దరి సమన్వయంతో సిబ్బందితో పాటు ప్రజలకు కూడా ఉపయోగపడే విధంగా ఉండేలా ఫుడ్ కాంటీన్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం మని అన్నారు. ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన తర్వాత కొన్ని వసతుల లేమితో సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను,వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి ఆరోగ్యకరంగా ఉండే విధంగా పరిశుభ్ర వాతావరణంలో అందరికి అందుబాటులో ఈ పోలీస్ ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పోలీస్ ఫుడ్ కోర్ట్ ను గౌరవ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉంది.ఇది శుభపరిణామం. భవిష్యత్తులో సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామం. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కి,జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఐఏఎస్ కి నా కృతజ్ఞతలు.ఈ పోలీస్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు సహకరించిన మా అదనపు ఎస్పీలు బిందుమాధవ్ ఐపీఎస్ ,రామచంద్రరాజు,ఏఆర్ డిఎస్పీ చిన్నకృష్ణ కి,మా పోలీస్ అధికారులకు నా ధన్యవాదములు.

## దేశంలో గంజాయి మూలాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి: తెలుగు యువత నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం తెలుగు యువత నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కార్యనిర్వాహక కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత మీడియా కో ఆర్డినేటర్ పులుకూరి వెంకట్రావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కోట నాగసుధీర్, అధికార ప్రతినిధి షేక్ మొహమ్మద్ రఫీ, నరసరావుపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగుర్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్, హెరాయిన్, కొకైన్, గంజాయి మాఫియా విచ్చలవిడిగా చూస్తున్నామని తెలిపారు. నాడు అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ని, నేడు మద్య ఆంధ్రప్రదేశ్ గా, గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ రాష్ట్రంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా, యువతకు ఉద్యోగాలు కల్పించాల్సింది పోయి యువతను మత్తుకు బానిసలు అయ్యే విధంగా దురాలవాట్లకు పాల్పడే విధంగా పరిపాల చేస్తున్న ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు. నాడు ఆంధ్రప్రదేశ్ లో వరి, మిర్చి అనేక పంటలకు గత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తే , నేడు గంజాయి కేంద్రంగా ఈ రాష్ట్రాన్ని తయారు చేశారని విమర్శించారు. ఈ దేశంలో వైసీపీ నాయకుడు విజయ్ సాయి రెడ్డి ఆధ్వర్యంలో మన్యం, ఏజెన్సీ ప్రాంతాల్లో 12,000 ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతుందన్నారు, దేశంలో ఎక్కడా గంజాయి దొరికిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం నివేదికలు చెబుతున్నాయి అన్నారు, జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో కల్తి మద్యం తయారు చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, 50 రూపాయలు ఉన్న మద్యాన్ని 150 రూపాయలు చేసి పేద ప్రజలను దోచుకుంటున్నారన్నారు, ఇప్పుడైనా యువతకు ఉపాధి కల్పించాలని లేనిచో యువత భవిష్యత్తు అంధకారం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



మండలపరిధిలో అనిగండ్లపాడు గ్రామంలో పొందూ రి సుధాకర్ నూతన గృహప్రవేశానికి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ హాజరై నారుఈ కార్యక్రమంలో తొట్టెంపూడి మురళి కట్ట వే ణు పొందూరి సుధాకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

## బీసి నాయకుడు చిల్లపల్లి ని అభినందించిన పంచుమర్తి లక్ష్మీ భీమేష్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి)నిన్న విజయవాడలో జరిగిన జయహెూ బీసీ సభా వేదికపై ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి తోడుగా నిలిచిన "పద్మ శాలి" నాయకుడు మరియు వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న ఆప్కో చైర్మన్ చిల్లపల్లి వెంకట నాగ మోహనరావు గారిని మర్యాద పూర్వకంగా కలిసి వారిని అభినందించామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సలహా మండలి సభ్యులు (పారిశ్రామిక వేత్తలు విభాగం)పి.లక్ష్మీ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచనలకి అనుగుణంగా వారితో పాదయాత్ర లో పాల్గొన్న ఒక నిబద్ధత గల నాయకుడు చిల్లపల్లి అని,అటువంటి వ్యక్తికి వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా ముఖ్యమంత్రి బాధ్యత అప్పగించారు అంటే బీసీ ల తరుపున మాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీ లకి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో "జయహెూ బీసీ" సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున బీసీ సంఘీయులు తరలివచ్చారని ఇది ఒక చారిత్రాత్మక సభ అని పేర్కొన్నారు. వేమూరు నియోజకవర్గము నుండి రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జున గారి సారధ్యంలో మా బీసీ సంఘీయూలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అవ్వడానికి నేనుకూడా ఆ నియోజకవర్గ బీసీ సంఘీయూలతో మాట్లాడటం జరిగింది అని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పగించిన బాధ్యతని నిర్వహించడానికి బీసి సంఘీయూలు అందరిని కలుపుకు కార్యక్రమాలు నిర్వహించుదాం అని పేర్కొంటూ ఈరోజు నాకు అభినందలు తెలిపిన పంచుమర్తి లక్ష్మీ భీమేష్ కి ధన్యవాదాలు అని తెలిపారు.

## శాటిలైట్ సిటీ గ్రామంలో రూ.53లక్షల రూపాయలతో అభివృద్ది పనులు



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాటిలైట్ సీటీ గ్రామంలో పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేసిన రాజమండ్రి రూరల్ కోఆర్డనేటర్ చందన నాగేశ్వర్. రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం నాడు శాటిలైట్ సిటీ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా స్థానిక శాటిలైట్ సిటీ పంచాయతి సచివాలయం-2 పరిధిలో ప్రాధాన్యత పరంగా గుర్తించిన పనులకు రూ. 20 లక్షలు రూపాయలతో నిర్మించనున్న సీసీ డ్రైయన్లు మరియు కల్వర్టకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంబించారు. అనంతరము శాటిలైట్ సిటీ నందు రాజీవ్ గృహకల్ప నందు రెండు అంగన్వాడి కేంద్రాలకు సుమారు రూ. 33 లక్షల రూపాయలతో నిర్మించే అంగన్వాడి కేంద్రాలకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంబించారు.రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై. యస్ జగన్ మోహన్ రెడ్డి గారు గ్రామాల రూపురేఖలు మార్చుతున్నారని గ్రామ సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు మరియు వై. యస్. ఆర్ విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన అందిస్తున్నారని తెలిపారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని అధికారులతో పాటు గుత్తేదారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు చందన నాగేశ్వర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో శాటిలైట్ సిటీ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామాయణ గ్రంథాలను ఇంటింటా పంపిణీ సమితి సభ్యులు



గోకవరం. ప్రజా పాలన ప్రతినిధి డిసెంబర్ 8:తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గోపాలపురం గ్రామం స్థానిక మాతృ శ్రీ బాపనమ్మ గుడి ప్రాంగణంలో సనాతన ధర్మ ప్రబోధనా సమితి యువజన శాఖ సభ్యుడు గూడవల్లి సతీష్ ఆద్వర్యంలో కీ "శే రాచగిరి వెంకయ్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీమతి రాచగిరి మిధిల రవిచంద్రబాబు దంపతుల ఆర్థిక సహాయంతో ఇంటింటా రామాయణ గ్రంథ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తోట సాయిబాబు మాట్లాడుతూ ఏ ఇంట రామాయణ గ్రంథం శ్రద్ధతో పారాయణ చేయబడుతుందో ఆ ఇంట సర్వ అరిష్టాలు నశించడంతో పాటుగా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు.మేడా వసుంధర గారి చేతుల మీదుగా రామాయణ గ్రంథాలను గ్రామస్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆవూరి బంగారమ్మ,తుపాకుల ఆనందరావు,కుక్కప్రభావతి,పిల్లంగోరు పాపారావు,సుగ్రబోయిన సీతయ్య,పీతాగుణలక్ష్మి,కాండ్రేగుల కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక జగ్గంపేట ఎమ్మార్పీఎస్ మీడియా సమావేశం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి స్థానిక జగ్గంపేట ఎమ్మార్పీఎస్ మీడియా సమావేశం ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సంజీవరావు . ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ. ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ తోమ్మంద్రా హేమంత్ మాదిగ . ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లాల కన్వీనర్ కాకాడ నూకరాజు నూకరాజు. ముఖ్య అతిథులుగా విచ్చేశారు వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన కాకినాడ జిల్లాకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ విచ్చేస్తున్నారు ఈ యొక్క జిల్లా సమావేశానికి అత్యధికంగా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ యొక్క సమావేశానికి మండలాల నియోజకవర్గాలు కమిటీలు వేగవంతం చేయాలని ఆయన అన్నారు మాన్యశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఏ పిలుపునిచ్చిన వెంటనే కాకినాడ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మ్మార్పీఎస్ఎంఎస్పినాయకులు పాల్గొన్నారు

## సత్తిబాబుకు బండారు పరామర్శ



నరసాపురం, డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోలిశెట్టి సత్తిబాబు (అంజనా సత్తిబాబు) సతీమణి, నరసాపురం మండలం చిట్టవరం గ్రామ మాజీ సర్పంచ్, పోలిశెట్టి నాగలీల ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు గురువారం పోలిశెట్టి సత్తిబాబును పరామర్శించి నాగలీల మృతి పట్ల ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నేతలు రేవు ప్రభుదాస్, అడిదెల దానియేలు, కొట్టు పండు, గన్నవరపు శ్రీనివాస్, పులపర్తి దత్తు, రెడ్డిం శ్రీనివాస్, పులపర్తి శ్రీధర్ బ్రదర్స్, సింగంశెట్టి తాతాజీ . ఉన్నారు.

## డివిజన్ ప్రజలకిచ్చినమాట నిలబెట్టుకుంటున్న యర్రగొర్ల తిరుపతమ్మ,శ్రీరాములు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిది: ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు ఆదేశాలతో ఈరోజు ఉదయం గంటలకు పాత కుందావారి కండ్రికలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు దగ్గరుండి పారిశుద్ధ్య పనులను చేయిస్తున్న కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న వైఎస్ఆర్ సిపి నగర ప్రధాన కార్యదర్శి యర్రగొర్ల శ్రీరాములు ఈ కార్యక్రమంలో 280వ సచివాలయ అడ్మిన్ బాల నాగరాజు, వెల్ఫేర్ సెక్రెటరీ శివ, ఎడ్యుకేషన్ సెక్రటరీ నాగరాజు, శానిటరీ సెక్రెటరీస్ రాంబాబు, ఉమెన్స్ సెక్రెటరీ ప్రియాంక, వీఆర్వో కృష్ణ, ఇమ్యూనిటీస్ సెక్రెటరీ నవీన్, వాలంటీర్లు ఎ రమాదేవి, పి రమాదేవి, శైలజ, విజయ, తదితర పెద్దలు పాల్గొన్నారు.

## గూడూరు మండల వై.యస్.ఆర్.సీ.పీ అధ్యక్షుడిగా గొరిపర్తి రవికుమార్



పెడన, ప్రజాపాలన ప్రతినిధి గూడూరు మండలంకు చెందిన గొరిపర్తి రవికుమార్ ని గూడూరు మండల వై.యస్.ఆర్.సీ.పీ నూతన అధ్యక్షుడిగా నియమించినట్లు మంత్రి జోగి రమేష్ కార్యాలయం నుంచి వెలువడిన ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వారిలో కొందరికి మరిన్ని బాధ్యతలు మరియు మరికొందరికి అదనపు బాధ్యతలు అప్పగించడం వంటి నిర్ణయాల్లో భాగంగా ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ నూతనంగా పదవి బాధ్యతలు చేపడతున్న గొరిపర్తి రవికుమార్ ని ప్రత్యేకంగా అభినందించి ,రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కోసం మరియు గెలుపు కోసం గ్రామాల్లో ఉన్న కింద స్థాయి కార్యకర్త నుంచి మండల ప్రజాప్రతినిధుల వరకు, ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ఒక తాటిపైన నడిపిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు ఈ సందర్భంగా గొరిపర్తి రవికుమార్ మాట్లాడుతూ తన పట్ల నమ్మకం ఉంచి అంత పెద్ద బాధ్యత చెప్పిన మంత్రి జోగి రమేష్ గారికి మరియు పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# అబద్దాలతో వార్తలు రాస్తే తద్వారా వచ్చే ఒత్తడి అధిగమించటం కష్టమవుతుంది: ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : జర్నలిస్టుల వృత్తి పరమైన మానసిక ఒత్తిడిలపై ప్రెస్ క్లబ్ లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ముఖ్య అతిధిగా ఏపీ ప్రభుత్వ సలహాదారులు (కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బా రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ రాధ రెడ్డి పాల్గొన్నారు. సదస్సులో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడీయా జర్నలిస్టులు హాజరై ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బా రెడ్డి చే తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సంధర్భంగా జర్నలిస్టులు వృత్తిలో భాగంగా మానసిక ఒత్తిడిల నుండి ఎలా అధిగమించాలన్న అంశాలపై జర్నలిస్టులకు సూచనలు అందించారు. యోగా, ధ్యానం, చిన్న చిన్న వ్యాయామాలు, సంగీతం లాంటి కళలపై దృష్టి పెట్టడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బా రెడ్డి సూచించారు. జర్నలిస్టుల్లో రక రకాల రూపాల్లో ఒత్తిడి వుంటుందని దానిని ఎదుర్కోక తప్పదని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. అయితే నిజాలతో కూడిన వార్తల ఒత్తిడికి అబద్ధాలతో నిండిన వార్తలతో ఒత్తిడికి చాల తేడా వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. నిజాయితీతో వార్తలు రాసినప్పుడు ఒత్తిడి వచ్చినా సంతృప్తికరంగా ఎదుర్కొవచ్చని తెలిసి అబద్ధాలతో వార్తలు రాస్తే తద్వారా వచ్చే ఒత్తడి అధిగమించటం కష్టమవుతుందని జర్నలిస్టులకు ఆయన సూచించారు. ఇటీవల కాలంలో ఓ వర్గం మీడియాలు అబద్ధపు వార్తలతో మరీ మోతాదు మించిపోతుందని సంబంధింత జర్నలిస్టులకు మానసికంగా అపరాధభావం కారణంగా ఇంకా ఒత్తిడి పెరిగే అవకాశముందని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ ప్రజలకు సమాచారాన్ని అందిస్తున్న జర్నలిజం వృత్తి అతి కీలకమైంది. వృత్తి రీత్యా ఎన్నో ఒత్తిడిలను అధిగమిస్తున్న జర్నలిస్టులకు ఇలాంటి అవగాహాన సదస్సులు ఎంతగానో దోహదపడతాయని... జర్నలిస్టులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు (కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ అన్నారు. ఈ సంధర్భంగా ఐజేయూ జాతీయ ఉపాధ్యక్ష్యులు అంబటి అంజనేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష్యులు నిమ్మరాజు చలపతిరావు, ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ అధ్యక్ష్యులు చావా రవి, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్ష్యులు కె.జయరాజ్, సీనియర్ జర్నలిస్ట్ షేక్ బాబు లతో పాటు పలువురు జర్నలిస్టులు ప్పాల్గొని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఏపీ ప్రభుత్వ సలహాదారులు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బా రెడ్డి దంపతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. అవగాహన సదస్సును ప్రెస్ అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర తిలక్ సమన్వయపరిచారు.

## ఆపదలో ఉన్నవారికి కొవ్వలి ఫౌండేషన్ అండ



నరసాపురం, డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలవారికి కొవ్వలి ఫౌండేషన్ అండగా నిలుస్తుందని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక 7వ వార్డులోని రామ్మోహన్నాయుడు నివాసంలో పట్టణానికి చెందిన పరసా రామారావుకు మూడుచక్రాల వాహనం, సిర్రా నీలిమ, గుంటూరు వెంకటచంద్రరావులకు వీల్ చైర్లు, బోనం దుర్గాప్రసాదుకు 2 నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు, బియ్యంను కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ రామ్మోహన్నాయుడు, వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నీలిమ, ప్రధానోపాధ్యాయులు ఖండవల్లి బాల కుమారిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహననాయుడు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం తన సంపాదనలో కొంత మొత్తాన్ని ఇటువంటి సేవా కార్యక్రమాలకు వినియోగించడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. ప్రభుత్వ పెన్షనుకు అర్హత ఉండి సాంకేతికలోపం వల్ల అనర్హులైన వారికి తమ కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెలా పింఛను అందిస్తున్నామని అన్నారు. ఇటీవల అరుదైన వ్యాధితో బాధపడిన చిన్నారి అక్షయ వైద్య ఖర్చుల నిమిత్తం రూ 4 లక్షలు ఆర్థిక సహాయం, సుమారు 100 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్ళు అందించామని అన్నారు. భవిష్యత్తులో కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సామాజికంగా, ఆధ్యాత్మికంగా మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ నీలిమ మాట్లాడుతూ తన తండ్రి కొవ్వలి అయ్యన్ననాయుడు పేరుమీదుగా సోదరుడు రామ్మోహన్ నాయుడు కొవ్వలి ఫౌండేషన్ సంస్థను ఏర్పాటుచేసి సమాజానికి సేవలు అందించడం అందులో తమకు భాగస్వామ్యం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రామ్మోహన్నాయుడు బాల్యం నుంచి సేవాభావాలు కలిగిన వ్యక్తని నరసాపురం పరిసర ప్రాంతాలలోని వందలమందికి అమెరికాలో ఉద్యోగ అవకాశాలు కల్పించి వారిని శ్రీమంతులుగా తీర్చిదిద్దారని అన్నారు. కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, నంద్యాల బాబు, ఎండి. మౌలాలి, కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్లు నిమ్మకాయల బాబ్జీ, పంజా దినేష్, మంచిగంటి బాబా, పూసల అవినాష్ తదితరులు ఉన్నారు.

## బాపట్ల జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 8.జిల్లాలో నేరనియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం, దానిలో భాగంగానే సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశాము,నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో సెంట్రల్ క్రైమ్ పోలీస్ సిబ్బంది కోసం బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్,ఐపిఎస్., వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ దగ్గరలో నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ ను పునర్ నిర్మాణం చేసి దానిలో బాపట్ల జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేసి గురువారం నాడు వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ కొరకు ఒక ప్రత్యేక విభాగం ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో నేర ఛేదనలో నైపుణ్యత గల పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా సెంట్రల్ క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. బాపట్ల జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు సత్వర సేవలు అందించుట కొరకు ఎం.టీ. విభాగం, ఏ ఆర్ కార్యాలయం ను, పెరేడ్ గ్రౌండ్, మినిరల్ వాటర్ ప్లాంట్ వంటి వాటిని ఇప్పటికే ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ రోజున దొంగతనాల నేరాల ఛేదనకు ముఖ్య పాత్ర వహించే పోలీస్ శాఖలోని సెంట్రల్ క్రైమ్ విభాగానికి ప్రత్యేకంగా సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికోసం వెదుళ్లపల్లి లోని పోలీస్ క్వార్టర్స్ ను ఎంపిక చేసుకొని వాటిని ఆధునికీకరించి ఉపయోగం లోనికి తీసుకువచ్చామని, ఇప్పటికే సిసిఎస్ పోలీస్ స్టేషన్ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ఈ పోలీస్ స్టేషన్ ఏర్పాటు వలన జిల్లాలో వరుసగా జరుగుతున్న నేరాలను పాత ముద్దాయిల కదలికలపై నిఘాను పెంచవచ్చని, బాధితులకు న్యాయం చేకూర్చటంలో జాప్యం లేకుండా చూడవచ్చని తెలిపారు. అంతేకాకుండా నేర చేదనలో ముఖ్యమైన డాగ్ ల కోసం కెన్నెల్ లు కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ స్టేషన్ ఆవరణం లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , బాపట్ల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు , చీరాల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ పి . శ్రీకాంత్ , రేపల్లె సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ టి. మురళి కృష్ణ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ సి .సి .ఎస్, ఇన్స్పెక్టర్ ఎం. మురళి కృష్ణ , ఏ ఆర్ ఆర్ %దీ%.శ్రీకాంత్ నాయక్ మరియు ఇతర ఉన్నతాధికారులు, సి. సి. ఎస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుమ్మడి వారి (అనిల్,హేమలత) వివాహ మహోత్సవానికి హాజరు



రాజుపాలెం ప్రజాపాలన: జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ గారు,జిల్లా అధికార ప్రతినిధి తవిటి బావన్నారాయణ గారు,ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు గారు. మండల అధ్యక్షులు తోట నర్సయ్య గారు,నెకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి. లక్ష్మి శ్రీనివాస్ గారు,సత్తెనపల్లి కార్యాలయం ఇంచార్జ్ సిరిగిరి. మణికంత గారు,రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు గారు,అంచుల అనేష్ గారు ,వీర్ల. శ్రీనివాసరావు గారు,రుసుం. వెంకటేశ్వర్లు గారు,పసుపులేటి. వేణు గారు,రాజశేఖర్ గారు,దార్ల.శ్రీనివాసరావు గారు మరియు తదితరులు వధూవరులను ఆశీర్వాదించారు...మీ కేదారి.

## నిరుపేదలకు బాసటగా జగనన్న ప్రభుత్వం: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సమాజంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పర్యటన సమయంలో పలువురు పేదలు తమ కుటుంబ పోషణ నిమిత్తం దారి చూపవలసిందిగా ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు కొండాయిగుంట మల్లీశ్వరి బలరాం, బంకా శకుంతల భాస్కర్, కొంగితల లక్ష్మీపతి, నాయకులు చినబాబు, బంకా బాబి, గుర్రం ఏడుకొండలు, బి.వసంత్ కుమార్, లోకేష్, కొండాయిగుంట రాము, కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు. సమాజ సేవను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా మల్లాది విష్ణు సూచించారు. మన ఎదుగులలో కీలక పాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవ చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే సమాజాభివృద్ధి సాధించడానికి వీలు అవుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెప్పిన మాటలు తనకు మార్గదర్శకమని ఆయన స్ఫూర్తితో 2013లో మల్లాది వేంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించినట్లు చెప్పారు. ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ట్రస్ట్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ ల పంపిణీ, హెల్త్ క్యాంపులు, కుట్టు మిషన్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు, తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించినట్లు వెల్లడించారు. కరోనా సమయంలోనూ పేదలకు ఉచితంగా ఆహారం, మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలియజేశారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి



చీరాల, డిసెంబర్ 08, ప్రజాపాలన : బాపట్ల జిల్లా చీరాలలో ఈ నెల పదవ తేదీన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా, హాజరు కానున్న " రాష్ట్రానికి ఇదేం ఖర్మ " కార్యక్రమ ఏర్పాట్లను, పర్చూరు,కొండేపి శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు,డోలా బాల వీరాంజనేయ స్వామి,తదితర టిడిపి ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి ఎం.ఎం.కొండయ్యతో కలిసి పరి శీలించారు. సభ ఏర్పాటు చేయనున్న గడియార స్తంభం సెంటర్లో, ప్రధాన కూడళ్ళల్లో పర్యటించారు. అనంతరం మీడియా సమావేశంలో, తెలుగుదేశంపార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, చంద్రబాబు పర్యటన వివరాలను వెల్ల డించారు. ఈ నెల 9వ తేదీ బాపట్లలో, 10వ తేదీ చీరాలలో, ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చంద్రబాబు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గడియార స్తంభం సెంటర్లో, సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అరాచకాలు,అకృత్యాలు మితిమీరిపోయాయని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదుచేసి, చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వీటన్నిటి గురించి, టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, అందులో భాగంగా, పదవతేదీన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు చీరాలలో జరుగనున్న భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని, నందమూరి అభిమానులను, తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను కోరుతున్నా మన్నారు.



# అలియాభట్
## సినిమాలకు గుడ్ బై చెప్పేస్తుందా?



బాలీవుడ్ నటి అలియాభట్ మాతృమూర్తి అయిన సంగతి తెలిసిందే. ఇటీవలే పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చి అలియా అమ్మగా ప్రమోట్ అయింది. ఈ ఏడాది రణబీర్ కపూర్ తో వివాహం జరగడం..ఇదే ఏడాది ఓ బిడ్డకి తల్లి అవ్వడం అలియా భట్ సహా కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా భావిస్తున్నారు. ప్రస్తుతం అలియాభట్ మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తోంది. ఈ సందర్భంగా తల్లైనా తర్వాత తనలో వచ్చిన మార్పుల గురించి రివీల్ చేసింది. 'తల్లిగా కొత్త జీవితంలోకి అడుగు పెట్టాను. దీంతో నా వ్యక్తిగత జీవితంలో భారీ మార్పులే చోటు చేసుకున్నాయి. ఇంతకు ముందు కంటే మరింత స్వేచ్ఛంగా ఆలోచిస్తున్నా. అలా ఎందుకు జరుగుతుందో నాకే అర్థం కావడం లేదు. నాలో వచ్చిన ఈ రకమైన మార్పులు నా జీవితంపై...నటనపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో కూడా అంచనా వేయలేకపోతున్నాను. పాత్రల ఎంపికలో కూడా నిర్ణయాలు ఎలా ఉండబోతాయో ఇప్పుడే చెప్పలేను. నాభవిష్యత్ ఎలా ఉంటుందోనని నేను కూడా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నాను' అంటోంది. అలియా వ్యాఖ్యల్ని బట్టి తనలో నటనపై ఆసక్తి తగ్గిందా? నటిగా రిటైర్మెంట్ తీసుకుంటుందా? అన్న సందేహం తెరపైకి వస్తోంది. సాధారణంగా తల్లైన తర్వాత చాలా విషయాలపై అనాసక్తి పెరుగుతుంది. ఇప్పుడిప్పుడే లేడీ ఓరియేంటెడ్ నాయికగాను ఎదుగుతోంది. అలాగే ఓ హాలీవుడ్ సినిమాలోనూ నటిస్తోంది. ఆ సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసింది. కానీ ఇంతలోనే అలియా వ్యాఖ్యలు ఫ్యాన్స్ లో కలవరం రేపుతున్నాయి.

# రష్మికతో అది ఐటమ్ కాదంటగా!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా వండర్ 'పుష్ప ది రైజ్'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ మూవీ పాన్ ఇండియా వైడ్ గా సంచలనాలు సృష్టించిన విషయం తెలిసిందే. బన్నీ క్రేజ్ ని దేశ వ్యాప్తంగా చేసిన ఈ మూవీ ఊహకందని స్థాయిలో వసూళ్లని రాబట్టి బన్నీని పాన్ ఇండియా స్టార్ గా నిలబెట్టింది. ఈ సంచలన మూవీలో శ్రీవల్లిగా నటించి తనదైన మార్కు నటనతో రష్మిక మందన్న ఆకట్టుకుంది. తను కూడా ఈ మూవీతో పాన్ ఇండియా స్టార్ ల జాబితాలో చేరిపోయింది. ప్రస్తుతం 'పుష్ప 2' కోసం రెడీ అవుతున్న రష్మిక తమిళ స్టార్ హీరో విజయ్ తో కలిసి 'వారసుడు' మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. తమిళ తెలుగు భాషల్లో ఈ మూవీని 2023 సంక్రాంతికి భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని నిర్మాత దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా వుంటే సమంత తరహాలోనే రష్మిక కూడా కూడా ఓ స్పెషల్ సాంగ్ కి రెడీ అవుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. తొలిసారి 'పుష్ప' మూవీ కోసం సమంత 'ఊ అంటావా.. ఊహూ అంటావా...' అంటూ ప్రత్యేక సాంగ్ లో నటించడం.. అది వరల్డ్ వైడ్ గా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడం తెలిసిందే. ఇదే స్థాయిలో రష్మికతో స్పెషల్ సాంగ్ ని సూపర్ స్టార్ మహేష్ బాబుతో గురూజీ తెరకెక్కిపస్తున్న %యూవీదీ% 28 కోసం ప్లాన్ చేస్తున్నాడట.

# యూరప్ లో చిరు విహార యాత్ర..వీరయ్య యాత్ర!



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో 'వాల్తేరు వీరయ్య' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. జనవరి 13న మైత్రీమూవీ మేకర్స్ భారీ ఎత్తున చిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది. ఆ ముందు రోజు జనవరి 12న బాలయ్య ని వీరసింహారెడ్డి తో దింపేసి తదుపరి వీరయ్యని బరిలోకి దించుతుంది. దీంతో క్లైమాక్స్ షూట్ పనుల్లో బాలయ్య..చిరు బిజీ అయ్యారు. ఇప్పటికే వీరసింహారెడ్డి టాకీ పూర్తిచేసుకుంది. ఒక పాట బ్యాలెన్స్ ఉంది. అలాగే వీరయ్య రెండు పాటలు బ్యాలెన్స్ షూట్ మిగిలి ఉంది. దీంతో యూనిట్ యూరప్ వెళ్లింది. ఆ రెండు పాటలు యూరప్ అందాల్లో షూట్ చేస్తున్నారు. ఇదే అదునుగా చిరంజీవి యూరప్ కి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఒకేసారి చిరు ఫ్యామిలీ యాత్రతో పాటు వీరయ్య యాత్రని ముగించేస్తున్నారు. తాజాగా యూరప్ టూర్ కి సంబంధించిన రెండు ఫోటోలు ట్విటర్లో పోస్ట్ చేసారు. అందులో ఒక ఫోటోలోకుమార్తె సుస్మిత..భార్య సురేఖతో పాటు మనవరాళ్లు ఉన్నారు. చిరంజీవి సాధారణ దుస్తుల్లో కనపిస్తున్నారు. ఇక మరో ఫోటోలో చిరు-శ్రుతిహాసన్ జంటగా ఫోటో దిగారు. ఇది ప్రయివేట్ ఫ్లైట్ లో దిగిన ఫోటో. శ్రుతిహాసన్ నలుపు రంగు దుస్తుల్లో కనిపిస్తున్నారు. ఈ రెండు ఫోటోల్ని ఉద్దేశించి ఆసక్తికర క్యాప్షన్స్ కూడా ఇచ్చారు. 'ఫ్యామిలీతో అటు విహార యాత్ర...ఇటు హీరోయిన్ తో వీరయ్య యాత్ర' అంటూ రాసుకొచ్చి షేర్ చేసారు. ప్రస్తుతం ఆఫోటోలు నెట్టింట జోరుగా వైరల్ అవుతున్నాయి. దీంతో నెటి జనులు ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా యూరప్ షూట్ లో భాగంగా ఫ్యామిలీ తో వెకేషన్ కూడా బాన్ పూర్తి చేసేస్తునారంటూ కామెంట్లు పెడుతున్నారు. మరో వైపు పాటల షూటింగ్ కూడా పూర్తవుతుంది. దీంతో షూట్ మొత్తం పూర్తవుతుంది. మరోవైపు నిర్మాణానంతర పనులు అంతే వేగంగా జరుగుతున్నాయి.

# గురూజీ పై మహేష్ ఫ్యాన్స్ సీరియస్ గా వున్నారా?




'ఖలేజా' వంటి యాక్షన్ మూవీ తరువాత సూపర్ స్టార్ మహేష్ బాబు తో గురూజీ ఎస్ఎస్ఎంబి28 అనే వర్కింగ్ టైటిల్ తో ఓ భారీ మూవీకి రీసెంట్ గా శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దాదాపు పుష్కర కాలం తరువాత ఈ ఇద్దరు కలిసి సినిమా చేస్తుండటంతో మహేష్ అభిమానులు ఈ ప్రాజెక్ట్ ని చాలా ప్రత్యేకంగా వుంటుందని భావించారు. మళ్లీ అతడు ఖలేజాలకు మించిన పాన్ ఇండియా మూవీగా ఈ ఇద్దరి కాంబినేషన్ లో రానుందని భావించారు. ఆనందంతో సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఎప్పుడెప్పుడు ఈ మూవీని పట్టాలెక్కిస్తారా? ఎప్పుడెప్పుడు ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేస్తారా? అని ఆశగా ఎదురుచూడటం మొదలు పెట్టారు. వారి ఎదురు చూపులకు తెరదించుతూ సెప్టెంబర్ 12న అన్నపూర్ణ స్టూడియోస్ లో భారీ యాక్షన్ సీక్వెన్స్ తో షూటింగ్ ని మొదలు పెట్టారు. అన్బు అరివుల నేతృత్వంలో షూటింగ్ మొదలు పెట్టారు. ఆ తరువాత మూడు రోజుల తరువాత రామోజీ ఫిల్మ్ సిటీకి షిఫ్ట్ చేశారు. అక్కడ కీలక ఘట్టాలతో తొలి షెడ్యూల్ ని పూర్తి చేశారు. కట్ చేస్తే.. మహేష్ మదర్ చనిపోవడం.. ఆ సంఘటన నుంచి తేరుకునేలోపే సూపర్ స్టార్ కృష్ణ మృతిచెందడం.. ఆ తరువాత కథలో మళ్లీ మార్పులు జోటు చేసుకోవడం వంటి కారణాలతో ఏకంగా ఈ మూవీ స్టోరీనే మొత్తంగా మారిపోయింది. ముందు నుంచి మహేష్ ..త్రివిక్రమ్ చెప్పిన కథపై సుముఖతని వ్యక్తం చేయకపోవడం వల్లే ఫస్ట్ షెడ్యూల్ పూర్తయిన తరువాత కథని మార్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే కొత్త కథతో మళ్లీ ఫ్రెష్ గా షూటింగ్ మొదలు పెట్టబోతున్నారు. ఇందు కోసం తమన్ నేతృత్వంలో మరోసారి మారిన కథకు అనుగుణంగా మ్యూజిక్ సిట్టింగ్స్ ని దుబాయ్ లో జరుపుతున్నారు. మహేష్ తమన్ త్రివిక్రమ్ తో పాటు ఈ మ్యూజిక్ సిట్టింగ్స్ లో సూర్యదేవర నాగవంశి కూడా పాల్గొంటున్నాడని తెలిసింది. ఇదిలా వుంటే మహేష్ ఫ్యాన్స్ గురూజీపై గుర్రుగా వున్నారట. గత కొంత కాలంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న సినిమా స్క్రిప్ట్ లపై త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడని మండి పడుతున్నారట. ఆ కారణంగా మహేష్ ప్రాజెక్ట్ కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ని పక్కన పెట్టి త్రివిక్రమ్ .. పవన్ కల్యాణ్ కోసం 'భీమ్లానాయక్' కు స్క్రీన్ ప్లే మాటలు అందించడంతో పాటు స్టోరీ లో కీలక మార్పులు చేయడం తెలిసిందే. దీంతో పవన్ సినిమాపై చూపిస్తున్న శ్రద్ధ మహేష్ సినిమా కు చూపించడం లేదని మహేష్ ఫ్యాన్స్ గురూజీపై మండిపడుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.

# ఆ హీరో ట్యూబ్ లైట్ అంతే అంటున్నారు..!



బాలీవుడ్ హీరోల్లో బాగా బ్యాడ్ లక్ నడుస్తుంది అంటే అది అక్షయ్ కుమార్ కే అని చెప్పొచ్చు. ఆఫ్టర్ పాండమిక్ సూర్యవంశీ తో ఒక హోప్ వచ్చేలా చేసిన అక్షయ్ కుమార్ 2022 డిజాస్టర్ ఇయర్ అయ్యింది. ఆయన చేసిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ఒకటి రెండు కాదు ఏకంగా ఐదు సినిమాలు ఈ ఇయర్ రిలీజ్ చేయగా అవన్ని ప్రేక్షకులను మెప్పించలేక పోయాయి. అయితే ఫలితాలతో సంబంధం లేకుండా అక్షయ్ తన సినిమాలు చేస్తూ వెళు న్నాడు. ప్రస్తుతం అక్షయ్ కుమార్ ఛత్రపతి శివాజి కథతో మూవీ చేస్తున్నారు. బాలీవుడ్ నటుడు మహేష్ మంజ్రేకర్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. సినిమా నుంచి లేటెస్ట్ గా గ్లింప్స్ రిలీజ్ చేశారు. శివాజి లుక్ లో అక్షయ్ కుమార్ బాగానే ఉన్నా టీజర్ లో తప్పులను వేలెత్తి చూపుతూ నెటిజన్లు సినిమాని ట్రోల్ చేస్తున్నారు. అలా రాజదర్బార్ లో నడుచుకుంటూ అక్షయ్ కుమార్ వస్తుంటాడు. అయితే అక్కడ ఫ్రెం లో ఒక ట్యూబ్ లైట్ జూమర్ ఉంటుంది. అది చూసి సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. శివాజి 1674 టైం లో రూల్ చేశాడు. అయితే ఆ తర్వాత ఎప్పుడో 1880 లో కానీ థామస్ ఎడిసన్ బల్బ్ కనిపెట్టలేదు. అలాటిది ఆ టైం లో ట్యూబ్ లైట్స్ ఎక్కడ నుంచి వచ్చాయంటూ కామెంట్స్ చేస్తున్నారు. చరిత్రని సినిమాగా తీయాలంటే ఆ టైం లో పరిస్థితి ఎలా ఉంటుందో అలా తీయాలి ఈమధ్య ఆడియన్స్ కూడా చాలా క్లవర్ గా మారారు. సినిమా టీజర్ లో ఏ చిన్న తప్పు వచ్చినా చెప్పేస్తున్నారు. అలాంటిది శివాజి కథ సినిమాగా తీస్తూ ఇలాంటి పొరపాట్లు చేస్తారా అని ఆడియన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఒక సినిమాకు ఫస్ట్ లుక్ తోనే బజ్ ఏర్పడుతుంది. కానీ బ్యాడ్ లక్ ఏంటంటే అక్షయ్ కుమార్ శివాజి సినిమాకు మొదటి ఇంప్రెషనే ఆడియన్స్ నుంచి విమర్శలు అందుకుంది. అయితే సినిమా మాత్రం వారు ఆశించిన స్థాయిలోనే ఉంటుందని అంటు న్నారు చిత్ర యూనిట్. అక్షయ్ కుమార్ ఈ మూవీతో అయినా హిట్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి. ఈ సినిమాని పాన్ ఇండియా మూవీగా ప్లాన్ చేస్తున్నారు. ఎలాగు బాలీవుడ్ సినిమాలు కొన్ని డైరెక్ట్ సౌత్ రిలీజ్ లు అవుతున్నాయి కాబట్టి ఇక్కడ మార్కెట్ పై కూడా కొన్ని ప్రాజెక్ట్ లు దృష్టి పెడుతున్నారు.

# రామ్ చరణ్ మీద సడెన్‌గా రామ్ గోపాల్ వర్మ..!



టాలెంట్ బోలెడంత ఉన్నా దాన్ని సరైన మార్గంలో కాకుండా ఎలా పడితే అలా వాడుకుంటాడు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. పాతికేళ్ల క్రితం శివ తో తన నెక్స్ట్ లెవల్ థాట్ ని చూపించి అందరిని మెప్పించిన ఆర్జీవి ఆ తర్వాత తన మార్క్ సినిమాలు చేస్తూ వచ్చారు. బాలీవుడ్ లో కూడా కొన్ని సూపర్ హిట్ సినిమాలను తీశారు వర్మ. అయితే ఈమధ్య ఆయన స్థాయికి తగిన సినిమాలు చేయట్లేదని తెలిసిన విషయమే. ప్రస్తుతం ఆయన డేంజరస్ అనే ఒక లెస్బియన్ లవ్ స్టోరీ మూవీ తీశారు. ఆ సినిమాలో అప్సరా రాణి నైనా గంగూలి నటించారు. అప్పుడెప్పుడో రిలీజ్ అవ్వాల్సి ఉన్న ఈ సినిమా ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ ప్రమోషన్స్ ని బాగా చేస్తున్నారు ఆర్జీవి. బిగ్ బాస్ తో పాపులర్ అయిన అషు రెడ్డితో కూడా ఒక బోల్డ్ ఇంటర్వ్యూ రీసెంట్ గా చేశారు. ఆ ఇంటర్వ్యూలో అసలు విషయం కన్నా అషు అందాల మీదే ఆర్జీవి ఎక్కువ ఫోకస్ చేశాడు. ఇక చూస్తుంటే వర్మ నెక్స్ట్ సినిమాలో అషునే హీరోయిన్ గా చేస్తుందని చెప్పొచ్చు. డేంజరస్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా మెగా పవర్ స్టార్ రాం చరణ్ మీద తన కామెంట్ వదిలారు వర్మ. చరణ్ ఒక జెంటిమెన్ గా చాలా పర్ఫెక్ట్ అని అన్నారు.. ఎలాంటి గొడవలకు వెళ్లే వ్యక్తి కాదు.. అలా ఉండటం బోరింగ్ గా అనిపిస్తుంది అయినా చరణ్ స్టార్ గా తన సినిమాల్లో పాత్రలు.. ఎంచుకునే సినిమాలు అన్ని అద్భుతంగా ఉన్నాయని అన్నారు. మెగా ఫ్యామిలీ అంటే అంతెత్తున లేచే వర్మ ఒక్కోసారి ఒక్కోలా ప్రవర్తిస్తుంటారు. తాను పవన్ కళ్యాణ్ కి బీభత్సమైన ఫ్యాన్ అని చెబుతూనే పవన్ మీద సెటైరికల్ పంచులు.. సినిమాలు చేస్తాడు. ఇక ఇప్పుడు అతని కన్ను చరణ్ మీద పడ్డది. చరణ్ గురించి ఆర్జీవి పొగుడుతుంటే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇదేదో తేడా కొడుతుందే అనుకుంటున్నారు. అంతేకాదు వర్మ ఎప్పుడు ఎవరిని పొగుడుతాడో.. ఎవరిని టార్గెట్ చేస్తాడో అతనికే తెలియదు అని అంటున్నారు. తను తీసిన డెంజరస్ సినిమాకు ఓ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తున్న ఆర్జీవి దానికి తగినట్టుగా సినిమా రిజల్ట్ అందుకుంటాడా లేదా అన్నది చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com